

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


## ఉద్యోగాల పేరుతో మోసం చేసిన లేడి కిలాడీ అరెస్టు





సైదాపురం, జూన్ 20, ప్రభాతవార్త ఉద్యోగాల పేరుతో అ నేక మందిని మోసం చేసి భారీ మొత్తంలో నగదు వసూళ్లు చేసి న లేడి కిలాడీ బత్తల రజితను ఎట్టకేలకు సైదాపురం పోలీసులు శుక్ర వారం అరెస్టు చేశారు. ఈ సం దర్భంగా రాపూరు సీఐ శ్రీని వాస రావు సైదాపురం పోలీసు స్టేషన్‌లో శుక్రవారం సాయంత్రం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగాలపేరుతో పలువురినిమోసం చేస్తున్న రజిత అనే యువతిని అదుపులోకి తీసుకోవడం జరిగిం దని తెలిపారు. 4 పేజీలో

## కండలేరులో 34.440 టీయంసీల నీటిమట్టం



కండలేరుడ్యాం(రాపూరు), జూన్20 ప్రభాతవార్త మండలంలోని కండలేరు జలాశయంలో శనివారం ఉదయానికి 34.440 టీయంసీల నీటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఇంజ నీరింగ్ అధికారులు తెలిపారు. జలాశ యం నుండిలో లెవల్ స్లూయిస్ ద్వా రా 50 క్యూసెక్కులు హై లెవల్ కెనా ల్ ద్వారా 100 క్యూసెక్కులు, కండలేరు హెడ్ రెగ్యులేటం ద్వారా 1280 క్యూసె క్కులు, హెడ్ రెగ్యులేటర్ పవర్ హౌస్ ద్వారా 815 క్యూసెక్కుల చొప్పున మొత్తం 2245 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

## నెల్లూరు సిటీలో ఘనంగా కూటమి విజయోత్సవ సభ..

- నవరత్నాల విధ్వంసం నుంచి నవ్యాంధ్ర ప్రగతి పథంలోకి
- నెల్లూరులో కూటమి విజయోత్సవ సమరభేరి
- చంద్రబాబు విజన్‌తో ఏపీలో పెట్టుబడుల జాతర
- అభివృద్ధి, సంక్షేమ ప్రగతిని వివరించిన మంత్రి నారాయణ



నెల్లూరు, జూన్ 20, ప్రభాతవార్త – వైద్యం పద వి ముఖ్యం కాదు.. ప్రజాసేవే ముఖ్యం..కోట్లాది రూపాయల సొంత నిధులతో నెల్లూరును నంబర్1 నారాయణ చేస్తున్నారు. మైపాడు గేట్ సెంటర్‌లోని కేపీఆర్ మండపం వేదికగా శనివారం జరిగిన కూ టమి రెండేళ్ళ నమ్మకంఅభివృద్ధి సంక్షేమ విజయో త్స వ సభ భారీ జనసందోహంతో ప్రజా జాతరను తలపించింది. వైఎస్ఆర్‌పీ ఐదేళ్ల రాక్షస పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నమై, పారిశ్రామి కవేత్త లు భయపడి పారిపోతే నేడు ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అపార అనుభవం, ఐటీ మంత్రి లోకేష్ అద్భుత విజన్‌తో దేశంలోకి వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో ఏకంగా 25 శాతాన్ని ఏపీకి రాబట్టి సుపరిపాలన అందిస్తున్నారని కూటమి నేతలు చా టిచెప్పారు. గత ప్రభుత్వం వదిలి వెళ్లిన లక్షల కోట్ల అప్పుల ను చెల్లిస్తూ,నాడు వైసీపీ నేతలు కక్షగట్టి ఆపేసిన అభివృద్ధి పనులన్నింటినీ కూటమి ప్రభు త్వం పునఃప్రారంభించిందని, రాష్ట్రంలో 65 లక్షల మందికి 34వేల కోట్లతో పింఛన్లు, 67లక్షల మం దికి తల్లికి వందనం (ఒకే ఇంట్లో ఐదుగురు పిల్లలకు ఈ పథకం అందడం విశేషం), ఉచిత బస్సు,3 ఉచిత సిలిండర్లు, రైతులకు ఏడాదికి 20 వేల పెట్టుబడి సాయం లాంటి సూపర్ సిక్స్ హామీలను నెరవేరుస్తూ అభివృద్ధిసంక్షేమమే రెండు కళ్ళుగా కూటమి దూసుకుపోతోందని ప్రకటించారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని అమ రావతి నిర్మాణంపై నాడు జగన్ ప్రభుత్వం విషం చిమ్మిందని విమర్శించారు.దేశంలో ఎక్కడా వాడని అత్యాధునిక టెక్నాలజీతో 60,000 కోట్లతో రాజ ధాని పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నా రు.2028 ఆగస్టు నాటికి అమరావతిని పూర్తి చేసి తీరుతామని, అలాగే రాబోయే పుష్కరాల లోపు పోలవరాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. పార్ల మెం ట్‌లో అన్ని పార్టీలు అమరావతి బిల్లుకు మద్దతిస్తే, సైకో నాయకత్వంలోని గొడ్డలి పార్టీ మాత్రమే వ్యతి రేకించిందని దుయ్యబట్టారు. నెల్లూరు సిటీ పరి ధిలో భగత్ సింగ్ కాలనీలోని 20 ఏళ్ల నాటి దీర్ఘ కాలిక సమస్యను పరిష్కరించి 1400 కుటుంబాల కు శాశ్వత ఇంటిపట్టాలు ఇప్పించామని, సింహ పురిని రాష్ట్రంలోనే నంబర్ వన్ మోడల్ సిటీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు. కార్పొరేషన్ పరి ధిలోని పేద విద్యార్థుల కోసం సొంతంగా 8,000 సైకిళ్లను సిద్ధం చేసి యువనేత లోకేష్ చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. అలాగే 800 కోట్లతో అమృత్ 2.0 పనులు, 550 కోట్లతో ఇంటింటికీ కుళాయిలు, స్మార్ట్ స్ట్రీట్ వ్యా పారులకు ఒక్కొక్కరికి 1 లక్ష చొప్పున చేసిన ఆర్థిక సాయాన్ని గుర్తుచేస్తూ వైసీపీ ఎన్ని కుట్రలు చేసినా వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు.తనకు 72,400 ఓట్ల భారీ మెజారిటీ ఇచ్చిన సిటీ ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు.

అభివృద్ధి అంటే నారాయణనారాయణ అంటే అభివృద్ధి అంటూ కూటమి నేతలు,నగర మేయర్ సుజాతా అశోక్,నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మంత్రి నారాయణపై ప్రశంసల వర్షం కురిపించారు. అధికార పదవులతో సంబంధం లేకుండా మంత్రి నారాయణ కోట్లాది రూపాయల సొంత నిధులను సిటీలోని పేదలు, కార్యకర్తల కోసం ఖర్చు చేస్తున్నారని కొనియాడారు. 200 కోట్లతో దాతల సహకారంతో 15 ప్రభుత్వ హైస్కూళ్ల ఆధునికీకరణతో పాటు , విఆర్‌సీ బస్సుల మెయింటెనెన్స్ కోసం నారాయణ గ్రూప్ నుంచి నెలకు 6.80 లక్షల కేటాయిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, జనసేన నేత చిట్టమూరు ప్రవీణ్ కుమార్ రెడ్డి,సుజయ్ బాబు,నూనె మల్లికార్జున యాదవ్, గుణుకుల కిషోర్, బీజేపీ నేతలు వంశీ, రాజేశ్వరి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ, మాజీ జెడ్పిటిసి విజేతా రెడ్డి, టీడీపీ మహిళా నేత కపిర రేవతి, కూటమి ముఖ్య నేతలు, అధికారులు, కార్పొరేటర్లు, అభిమానులు పాల్గొన్నారు.

## అన్నదాతలతో ఆరుబయట మంత్రి ఆనం ముఖా ముఖి

పండుగ వాతావరణంలో మొదటివిడత అన్నదాత సుఖీభవ



సంగం,ఆత్మకూరు ,జూన్20,ప్రభాతవార్త: సంగంమండలం కోలగట్ల... ఆత్మకూరు మండలం వాసిలి సమీప రహదారిలో అన్నదాతలతో ఆరుబ యట వ్యవసాయ క్షేత్రంలో రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ముఖాముఖిగా వారితో మాట్లాడి వారి యోగక్షేమాలు తెలుసుకు న్నారు.వాసిలి గ్రామంలో రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో 20 26-27 మొదటి విడత అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ నిధులు పంపిణీ చేశారు. పల్నాడు జిల్లా నుంచి లింగంగుంట్ల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 45, 85,838మంది రైతులకు 3,125కోట్లు వారి బ్యాం కు ఖాతాల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నా యుడు జమచేశారు. నెల్లూరుజిల్లాలో 1,77,54 మంది రైతులకు 117.16కోట్లు, ఆత్మకూరు నియో జకవర్గ పరిధిలో 34,223మంది రైతులకు 22.84 కోట్లు అందజేశారు.పశ్చిమబెంగాల్ నుంచి ప్రధాని నరేంద్రమోడి, పల్నాడు నుంచి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగాలను నెల్లూ రుజిల్లా వాసిలిలో స్థానిక రైతులతో కలిసి ఎల్ఇడి స్క్రీన్‌ల ద్వారా వర్చువల్‌గా మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి వీక్షించారు. ఒక్కొక్క రైతుకు అన్న దాత సుఖీభవ కింద 5వేలు, పిఎంకిసాన్ కింద 2వేలు మొత్తం 7వేల రూపాయలను జమ చేశారు. ఈకార్యక్రమంలో రైతులు , టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పట్టణంలో అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



కావలి, జూన్ 20 ప్రభాతవార్త : కావలి పట్టణంలోని ప్రజలకు మెరుగైన మౌ లిక వసతులు కల్పించాలనే లక్ష్యంతో పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను శనివారం ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పాతూరు శివాలయం నుంచి పోలేరమ్మగుడి వరకు వెంకటేశ్వర హాలు నుంచి కలుగోలు శాంభవి గుడి వరకు ఎమ్మెల్యే స్వయంగా సందర్శిం చారు. అండర్‌డ్రైనేజీ వ్యవస్థ, రహదారుల నిర్మాణం, నీటిపారుదల సౌకర్యాలు, ట్రాపిక్‌కు అంతరాయం లేకుండా చేపట్టాలని అధికారులకు సూచించారు. వర్షా కాలంలో నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ నీరు సాఫీగా వెళ్ళేటట్లు నిర్మించాలని సూచించారు. పనులన్నీ నాణ్యతగా చేపట్టాలన్నారు. సిఎం ఆశీస్సులతో అబి వృద్ధికి అవసరమైన నిధులు తీసుకువచ్చి ప్రజలకు మౌళిక వసతులు అందిం చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ పట్టణంగా తీర్చి దిద్దేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్, మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి వైసీపీ నేతలకు లేదు



కోవూరు, జూన్ 20 ప్రభాతవార్త : కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన వ్యక్తిగత విమర్శలు మహి ళలను కించపరిచేలా ఉన్నాయని దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని టీడీపీ మాజీ కార్యదర్శి చెముకుల కృష్ణచైతన్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వీపీఆర్ కార్యాలయంలో శనివారం ఆయన మా ట్లా డుతూ కోవూరు నియోజకవర్గ ప్రజలకు ప్రసన్న కు మార్‌రెడ్డి భాషా, ఆయన ఆలోచన విధానం కొత్తదే మీ కాదన్నారు. ఎన్నికల సమయంలో ఆయన మా ట్లాడిన నీచమైన భాష ప్రజలందరూ చూశారన్నారు. నేనేం తప్పు చేశాను.. మా మేనత్త కోడలు నాకు చెల్లెలు అవుతుందని కబుర్లు చెప్పడం మంచి పద్ధతి కాదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి తన సొంత చెల్లి గురించి ఏం మాట్లాడారో రాష్ట్రం అంతా చూసిం దని, ప్రసన్నకుమార్‌రెడ్డి కూడా ఆయనకు తగ్గ వాం సుడేనన్నారు. 55 వేల ఓట్లతో నిన్ను కోవూరు ప్రజ లు చీ కొట్టినా నీలో ఎటువంటి మార్పు రాలేద న్నారు. వైసీపీ హయాంలో దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోయాయన్నారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చి మంత్రి పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడునే చెట్టుకు కట్టేసి కొడ తాం అంటూ తీవ్రమైన పదజాలం వాడిన ప్రసన్న చరిత్ర ప్రజానీకానికే తెలుసన్నారు. యల్లాయ పా లెంలో ఎంపీటీసీ రాజాను పోలీసుల మందే కొట్టి రక్తం కార్చితే అప్పట్లో మీరు ఏం చర్యలు తీసుకు న్నారు. రాజెపాలెంలో కరకటి మల్లికార్జున ఇంటిపై దాడులు చేసినప్పుడు మీ సంస్కారం ఏమైందన్నా రు. కేవలం రెండేళ్లలో కోవూరు ఎమ్మెల్యే ప్రశాం తిరెడ్డి 770 కోట్ల అభివృద్ధి పనులు చేశారన్నారు. 2009లో టీడీపీ నుంచి ప్రసన్నకుమార్‌రెడ్డి గెల వగానే పార్టీ మారలేదా అని పేర్కొన్నారు. అభి వృద్ధిపై చర్చకు సిద్ధంగా ఉన్నా మని, ముందు గత ఐదేళ్లలో మీరు చేసిన అవినీతిపై సమాధానం చె ప్పాలన్నారు. వైసీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధ న్ రెడ్డి సంస్కారం గురించి మాట్లాడ డం విడ్డూరంగా ఉందన్నారు. ఉదయంలేస్తే ఎమ్మె ల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిపై మీరు ఎలాంటి భాష వాడు తున్నారో ప్రజలకు తెలుసన్నారు. కేవ లం ప్రభాక ర్‌రెడ్డి వైసీపీ గతంలో చేరడం వలనే ఆ పార్టీకి గుర్తింపు వచ్చి 10నియోజకవర్గాల్లో ఎమ్మె ల్యేలు గెలుపొందారన్నారు. ఎన్నికలసమయంలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నుంచి ఆర్థిక లబ్ది పొందలేదా అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలోఎంఎస్ఎంఈ డైరెక్టర్ వీరేంద్రనాయుడు, కోవూరు మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, డిస్ట్రిబ్యూషన్‌కమిటీ చైర్మన్ హరికృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు గరికపాటి రాజేంద్ర, కరకటి మల్లికార్జున, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వానికి వెన్నుముక రెవెన్యూ శాఖ

- జిల్లాలో ఘనంగా రెవెన్యూ వేడుకలు
- ప్రజల్లో అంతర్భాగమైన రెవెన్యూ శాఖ
- పని అంటే ప్రజలకు గుర్తుకు వచ్చేది తహసీల్దార్ కార్యాలయమే
- సమస్య పెద్దదైతే మదిలో మెదిలేది కలెక్టరే
- పుట్టినప్పటి నుంచి చనిపోయేంత వరకు ఈ శాఖ సేవలే





నెల్లూరు, జూన్ 20, ప్రభాతవార్త – కలెక్టరేట్ మానవ శరీరంలో వెన్ను ముక ప్రాదాన్యత ఎంతో ప్రజా సేవలో రెవెన్యూ శాఖ ప్రాధాన్యత అంత ఉం దని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నా రు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా స్థాయిలో కలెక్టరేట్లో ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జరిగిన రెవెన్యూ డే కార్యక్రమంలో ఆ యన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసం గించారు. **ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ** రెవిన్యూ శాఖ జీవిడిగా మారిందని అన్నారు. రెవిన్యూ శాఖలో ఉద్యోగం అంటే సమయపాలన లేని ఉద్యోగం అని అన్నారు. మంచి పని చేస్తే హర్షించక పోగా చిన్న తప్పిదాన్నిసైతం బూత అద్దంలో చూపుతారని అన్నారు. జనాల అంచనాలు పెరిగాయని, గతంలో మాదిరి పరిస్థితులు లేవనిఅన్నారు. ఎక్షణం పని ఆక్షణంలో జరగాలన్నారు. వివిధ పనులపై వచ్చిన వారికి సహనం, సామరస్యతతో జాగురూకతతో నవ్వుతూ సమాధానం ఇవ్వాలన్నారు. ఇప్పటి పరిస్తితులలో అదే సరైన మార్గామని అన్నారు. 2022లో వచ్చిన ప్రళయం కోవిడ్ అప్పుడు రెవిన్యూ, పోలీస్, వైద్య శాఖాలు బాగా పనిచేశాయని కుటుంబ సభ్యులు సైతం చనిపోయిన వారికోసం రాలేదని ఆ సమయంలో రెవిన్యూ శాక పనితీరు గర్వనీయమని అన్నారు. ఎవరూ కావాల ని కలెక్టోరేట్ వద్దకురారని, పని కోసం వస్తారని, తానూ సివిల్ సర్వీస్‌లో చేరక ముందు ఎప్పుడు కలెక్టరేట్ చూడలేదన్నారు.

**– జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..** రెవిన్యూ శాఖలో ఎక్కు వగా భూ సంబంధిత 3 రకాల పనులుపై ప్రజలు వస్తారని, వారికి సకాలంలో సేవలు అందించాలన్నారు. ప్రజలకు ఎఫెక్టివ్‌గా సమాధానం ఇవ్వాలి. జిల్లా ప్రధాన కార్యాల యానికి సుదూర ప్రాంతాల నుండి వస్తుంటారని వారికి సకాలంలో సేవలు అందించాల న్నారు. కలెక్టర్ కార్యాలయానికి వస్తే పనులు అవుతాయనే బరోసా కల్పించాలనిఅని అన్నారు. రెవిన్యూ శాఖలో పనిచేయడం ఒక గొప్ప వరమని తెలిపారు.

**– జిల్లా రెవిన్యూ అధికారి విజయ కుమార్ మాట్లాడుతూ..** శాఖలో సమయ పాలన ముఖ్యమని, చేయాల్సి న పనిని సకాలంలో పూర్తి చేయాలనీ అన్నారు తానూ ముప్పది సంవత్సరాములనుండి రెవిన్యూ శాఖలో వివిధ హోదాలలో పనిచేశానని తెలిపారు. పనులు సకాలంలో పూర్తి చేస్తే రాజకీయ నాయకుల జోక్యం ఉండదన్నారు. ప్రజలకు విశ్వాసం కలిగించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన రెవిన్యూ డేలో గతంలో విశిష్ట సేవలు అందించిన తుమ్మ విజయ్ కుమార్ గారిని, డిప్యూటీ తహసిల్దార్ గా పనిచేసి పదవి విరమణ పొందిన శివరాం ప్రసాద్‌ని, డిఆర్ఓఎన్ విజయ్ కుమార్‌ని, ఏవో చంద్రశేఖర్‌తో కలెక్టర్ సన్మానించారు. **ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అల్లం పాటి పెంచలరెడ్డి మాట్లాడుతూ** రెవెన్యూ డేని ఈ జిల్లాలో ఇంత ఘనంగా నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్‌కి, జిల్లా రెవెన్యూ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియపరిచారు. విశిష్ట అతిథిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దగ్గర ఓఎస్‌డిగా పనిచేస్తున్న చల్లా పెంచలరెడ్డి పాల్గొని రెవిన్యూ ఉద్యోగులను ఉద్దే శించి రెవెన్యూ శాఖ యొక్క ఔన్నత్యం గురించి తెలియ పరిచారు.

## విద్యుత్ షాక్‌తో భార్యభర్తలు దుర్మరణం

- వెంకట్రాజుకాలనీలో అలుముకున్న విషాదఛాయలు





సైదాపురం, జూన్ 20, ప్రభా తవార్త మండల పరిధిలోని చాగణం రాజుపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని వెం కట్రా జుకాలనీలో శనివారం ఉ దయం విషా దఘటన చోటు చేసుకుంది. ఒకే కుటుం బానికి చెందిన భార్యభర్తలు విద్యుత్‌ఘాతానికి గురై మృతి చెందగా కోడలు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంఘ టన చోటు చేసుకుంది. స్థానికుల వివ రాలమేరకు.. వెంకట్రాజు కాలనీకి చెంది న ఇండ్ల రవి(56), ఆయన భార్య ఇండ్ల సునీత(50) ముగ్గురు కొడుకులు, కోడళ్ళతోకాలనీలో ఉంటూ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. శనివారం ఉద యం సుమారు 11గంటల ప్రాంతంలో ఇండ్లరవి,సునీతమ్మల చిన్న కోడ లు అయిన చెంచమ్మ ఇంటి వరండాలోని ఇనుపకమ్మికి కట్టిన వైరుపై బట్టలు ఆరవేస్తుండగా ప్రమాదవశాత్తు ఆ కమ్మెకు విద్యుత్ ప్రవాహం చేరడంతో కరెంటు షాక్‌కు గురైంది. దీంతో ప్రమాదాన్ని గుర్తించిన రవి, సునీతమ్మలు వెంటనే చిన్న కోడలును కాపాడేం దుకు ప్రయత్నించే క్రమంలో వారు కూడా వైరును పట్టుకోవడంతో విద్యుత్ షాక్ తగలడంతో చేతులకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే కుప్పకూలిపోయి మృతిచెందారు. ఈ ఘటనలో చెంచమ్మకు రెండు అరచేతులు, కుడి మోచేతి వద్ద తీవ్ర గాయాలు అవడంతో ఆమెను వెంటనే రాపూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న తహసీల్దార్ ఎం. సుభద్ర, ఇన్‌చార్జి ఎస్సై లక్ష్మీభవాని, విద్యుత్‌శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలిం చారు. కరెంటు షాక్‌తో భార్యభర్తలు మృతిచెందడంతో ఆ కాలనీలో విషాదఛాయలు అలుము కున్నాయి. కుటుంబ సభ్యులు, గ్రామ స్తులు కన్నీటిపర్యంతమయ్యా రు. జరిగిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**విద్యుత్ అధికారుల తీరుపై పలు ఆరోపణలు:** వెంకట్రాజు కాలనీ సమీపంలో గురువారం సాయంత్రం వాతావరణంలో వచ్చిన మా ర్పులతో వర్షంపడుతూ పిడుగు పడటంతో ఆప్రాంతమంతా విద్యుత్ సరఫరా నిలిచిపోయినట్లు స్థానికులు తెలిపారు. దీంతో కాలనీలో కొన్ని చోట్ల హై ఓల్టేజితో షార్ట్‌సర్క్యూట్ వచ్చి వీధిదీపాలతో పాటు, సుమారు ఏడు ఇళ్లల్లో ఫ్యాన్లు, టీవీలుకాలిపోయి నట్లు స్థానిక ప్రజ లుతెలిపారు.దీంతో గురువారం రాత్రి, శుక్రవారం ఉదయం విద్యుత్ శాఖ అధికారులతో కరెంటు సరఫరా లేదంటూ చెప్పడం జరిగిందని వారుతెలిపారు.హై ఓల్టేజితో విద్యుత్ స్తంభాల దీపాలు,ఫ్యాన్లు, టీవీలు కాలిపోయిన పరిస్థితిని గమనించినవిద్యుత్ శాఖ అధికా రులు శుక్రవారం సాయంత్రం కరెంటు సరఫరాచేయడంతో ఆ ప్రాం తంలో కొన్ని ఇళ్లకు,స్తంభాలకు దీపాలు వెలగలేదు. విద్యుత్ సర ఫరావ్యవస్థలోలోపాలను సంబంధిత అధికారులుగమనిం చకపోవ డంతో స్థానికుల్లో పలుఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకే కుటుం బంలోభార్యభర్తలు చనిపోవడంతో కాలనీ తీవ్ర విషాధం నెలకొంది.

## అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయండి..!

- యోగా చేయండి.. ఆరోగ్యాన్ని పొందండి..
- ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ విద్యా సంస్థలలో ప్రతి ఒక్కరూ యోగాంధ్రలో భాగస్వామ్యం కావాలి..
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



నెల్లూరు, జూన్ 20, ప్రభాతవార్త – కలెక్టరేట్ ప్రభుత్వం అత్యంత ప్రతి ష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా 21న జిల్లా వ్యాప్తంగా గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు జరిగే అంతర్జాతీయ యోగా దినోత్స వాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్లా శని వారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. నెల్లూరులో ఏసిసుబ్బారెడ్డి స్టేడియంలో ఉదయం 6 గంటలకు జరిగే జిల్లా స్థాయి అంతర్జా తీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో ఉద్యోగులు, జిల్లాలోని అన్ని ప్రభుత్వ ,ప్రైవేటు ఎయిడెడ్ విద్యా సంస్థల్లో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, సిబ్బంది యో గ కార్యక్ర మంలో భాగస్వాములై విజయవంతం చేయాలన్నారు. ప్రతి పౌరుని ఆరోగ్య సంరక్షణ ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యోగ విశిష్టతను ప్రజలకుచాటి చెప్పేందుకు ఈ మాసోత్సవాలను నిర్వహించడం జరుగు తోందనన్నారు.

**– రాష్ట్ర స్థాయి యోగా పోటీలలో ఎస్‌పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా వాసుల ప్రతిభ:** రాష్ట్ర స్థాయి యోగా పోటీలలో ఎస్‌పీఎ స్ఆర్ నెల్లూరు జిల్లా క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచి జిల్లాకు గౌరవం తీసుకొచ్చారు. సీనియర్ , జూనియర్ విభా గాలలో పాల్గొన్న పోటీదారులు మొత్తం మూడు ప్రథమ బహుమతులు, ఒక ద్వితీ య బహుమతిని సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. సీనియర్ విభాగంలో కె. అనిల్ కుమార్ రెడ్డి షార్ట్ ఫిల్మ్ కేటగిరీలో రాష్ట్రస్థాయి ప్రథమ బహు మతి సాధిం చగా,ఎ. శ్రీనివాస్ పురుషులసోలో యోగా సన విభాగంలో రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి అందుకున్నారు. అలాగే జి. కావ్యశ్రీ మహిళల సోలో యోగాసన విభాగంలో రాష్ట్ర స్థాయి ప్రథమ బహు మతి సాధించి జిల్లాకు ప్రత్యేకగుర్తింపు తీసుకువచ్చారు. జూ నియర్ విభాగంలో ఎ. దివ్య మహిళల సోలో యోగాసన కేటగిరీలో రాష్ట్రస్థా యి ద్వితీయ బ హుమతి సాధించి ప్రతిభ కనబరిచారు.రాష్ట్ర స్థాయి పోటీలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను జిల్లా కలెక్టర్, జేసి మోగిలి వెంకటేశ్వర్లు, అధికారులు, యోగా శిక్షకులు, క్రీడా సంఘాల ప్రతినిధు లు అభినందించారు. భవిష్యత్తులో జాతీయ స్థాయి పోటీలలో కూడా ఇదే స్ఫూర్తితో రాణించి జిల్లాకు మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## తడ-నెల్లూరు జాతీయ రహదారి విస్తరణకు డీపీఆర్ తయారీకి కన్సల్టెన్సీ సేవలు




నెల్లూరు, జూన్ 20, ప్రభాతవార్త – కలెక్టరేట్ జాతీయ రహదారి సం ఖ్య-16లోని తడ-నెల్లూరు విభాగం నెల్లూరు బైపాస్‌ను ప్రస్తుతం ఉన్న నాలు గు లేన్ల నుండి ఆరు లేన్లుగా విస్తరించేందుకు డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) తయారీ కోసం కన్సల్టెన్సీ సేవలను చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్. తెలిపారు. శనివారం నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం హాల్‌లో జాతీయ రహదారి ప్రాజెక్టుకు సంబంధించి స్టేక్‌హోల్డర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమా వేశంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ రమేష్ గణపతి (నేషనల్ హైవేస్), వై. మురళి సీని యర్ హైవే డిజైన్ ఇంజనీర్ (డీపీర్ కన్సల్టెంట్స్) తదితర అధికారులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తడ నుండి నెల్లూరు వరకు రహదారి సామర్థ్యాన్ని పెంచి, పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతో పాటు ప్రయాణికులకు మరింత సురక్షితమైన, వేగవంతమైన, సౌకర్యవంతమైన రవా ణా సదుపాయాలను అందించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యమని తెలిపారు. జాతీయ రహదారిలో అవసరమైన చోట ట్రాక్ లిబెలను ఏర్పాటు చేయడంతో పాటు పలువురు సభ్యులు లేవేనేత్తిన అంశములను పరిగణలోకి తీసుకోని అవ సరమైన చోట ఫ్లై ఓవర్‌ల క్రింద ఎత్తు పెంచేలా చర్యలు చేపట్టాలని సూ చించారు. డీపీఆర్ తయారీ ప్రక్రియలో ట్రాఫిక్ సర్వేలు, భూసేకరణ అవసరాల అంచనా, పర్యావరణ ప్రభావ అధ్యయనాలు, వంతెనలు మరియు ఇతర రహ దారి మౌలిక సదుపాయాల రూపకల్పన, వ్యయ అంచనాలు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించనున్నట్లు వెల్లడించారు. ఈ ప్రాజెక్టు పూర్తయిన అనం తరం చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారి కారిడార్‌లో రవాణా సౌలభ్యం గణనీ యంగా మెరుగుపడటంతో పాటు పారిశ్రామిక, వాణిజ్య, ఆర్థిక కార్యకలాపాలకు మరింత ఊతం లభించనుందని పేర్కొన్నారు. జాతీయ రహదారుల అభివృద్ధిలో ఈ ప్రాజెక్టు కీలక మైలురాయిగా నిలవనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నుడా చర్మన్ కొటంరెడ్డి శ్రీనివాస రెడ్డి, ఆర్‌టిసి జోనల్ చైర్మన్ సురేందర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మ, నగర మేయర్ సుజాత, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, రెవిన్యూ డివిజినల్ అధికారులు నాగ అనూష, అరుణా దేవి, సంబంధిత తహసీల్దారులు, రెవెన్యూ అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎసిబి వలలో ఏఎస్‌పేట తహసిల్దార్ శాంతిస్వరూప్

-ల్యాండ్ మ్యూటేషన్‌కు 40వేలు లంచం డిమాండ్
– 20వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన తహసిల్దార్




అనుమసముద్రంపేట ,జూన్20,ప్రభాతవార్త: అనుమసముద్రంపేట మండల తహసిల్దార్ డి.శాంతిస్వరూప్ లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు పటు బడిన సంఘటన జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. పందిపాడు గ్రా మానికి చెందిన రైతులు వెంకటకృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి గత నెల 17వ తేదీన ల్యాండ్ మ్యూటేషన్ కోసం ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్నారు. సంబం ధిత రెవెన్యూ అధికారులు ఫీల్డ్ పరిశీలన పూర్తిచేసి నివేదికలను తహసిల్దార్‌కు సమర్పించారు. అయితే మ్యూటేషన్ ఫైల్‌కు ఆమోదం తెలిపేందుకు తహసిల్దార్ డి.శాంతిస్వరూప్ రైతుల నుంచి 40వేల రూపాయలు లంచం డిమాండ్ చేసి నట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో రైతులు ఎసిబి అధికారులను ఆశ్రయించారు వారి సూచనల మేరకు శనివారం 20వేల రూపాయలు లంచం ఇస్తుండగా ఎసి బి అధికారులు దాడి నిర్వహించి తహసిల్దార్‌ను రెడ్‌హ్యాం డెడ్‌గా పట్టు కున్నారు. ఈసంద ర్భంగా ఎసిబి డియస్పీ పి.రామ కృష్ణుడు మాట్లాడుతూ ప్రభుత్వ ఉ ద్యో గులు ప్రజల నుంచి లం చాలు డిమాండ్ చేస్తే వెంటనే 1064 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫిర్యా దుచేయాలని సూచించారు. ఫిర్యాదు వివరాలను గోప్యంగా ఉంచి అవినీతి అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. తహ సిల్దార్ డి.శాంతిస్వరూప్‌పై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎసిబి అధికారులు తెలిపారు. కాగా డి.శాంతిస్వరూప్ ఇటీ వలే ఆత్మకూరు డిప్యూటీ తహసిల్దార్గ‌ఆ పనిచేస్తూ పదోన్నతిపై బదిలీ అయి సుమారు పదిరోజుల క్రితం ఏఎస్‌పేట తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించడం గమనార్హమన్నారు. బాధ్యతలు చేపట్టిన కొద్దిరోజులకే ఎసిబి వలలో చిక్కుకో వడం రెవెన్యూ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఈ దాడిలో నెల్లూరు ఎసిబి సిఐ విజయ్‌కుమార్, 8మంది సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యప్ప చరణ్‌రెడ్డి దాతృత్వం అభినందనీయం



**బుచ్చి జూన్ 19 ప్రభాతవార్త :** టిడిపి సీనియర్ నాయకులు దొడ్ల కోదండరామిరెడ్డి సోదరి కుమారుడు చిన్నారెడ్డి అయ్యప్ప చరణ్‌రెడ్డి దాతృత్వం అభినందనీయమని ఎంఇఒ దిలీప్ కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు. రామచంద్రాపురం స్కూల్ విద్యార్థులకు నోటి బుక్స్,పలకలు, వాటర్ బాటిల్స్ అందించిన సందర్భంగా కోదండరామిరెడ్డి మాట్లాడుతు మా సోదరి కుమారుడు చిన్నారెడ్డి అయ్యప్పరెడ్డి చరణ్‌రెడ్డి ఇన్‌స్టాకప్పా కంపెనీ పేరుతో గత మూడు సంవత్సరాల నుండి విద్యార్థులకు ఇవి అందజేసున్నారని ఆయన తెలిపారు. ఈపాఠశాలలో విద్యార్థులకు ఏమి అవసరమైనా ఇస్తామని చెప్పారు.ఈ సందర్భంగా దొడ్ల కోదండరామిరెడ్డిని, బెజవాడ శ్రీనాద్‌రెడ్డిని శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. విద్యార్థులకు విద్యాసామాగ్రిని అందజేశారు.ముఖ్య అతిధిగా పాల్గొన్న కౌన్సిలర్ శ్రీదేవి, రామచంద్రారెడ్డి కోదండరామిరెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పి.వేదవతి, ఉపాధ్యాయులు అరుణకుమారి,బ్రహ్మారెడ్డి, రసూల్,గంగాదర్, అహమదున్నీసా, తదితరులు పాల్గోన్నారు.పాఠశాల అభ్యున్నతికి కృషి చేస్తున్న గండికోట సుధీర్‌ని ప్రత్యేకంగా అభినందించారు.

## గోటు విలేజ్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం



**కావలి, జూన్ 20 ప్రభాతవార్త :** పద్మశ్రీ మందక్రిష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఎసి జాతీయ నాయకులు, ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌సి నెల్లూరుజిల్లా ఇన్‌చార్జ్ మంద వెంకటేశ్వరరావు మాదిగ సూచన మేరకు కావలి బోగోలు మండలాల ప్రచా కమిటీ పర్యటనలో భాగంగా మండలంలోని కొత్తపల్లి గ్రామ ఎంఆర్ పిఎస్ యూత్ ఆధ్వర్యంలో నూతన కమిటీ జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యులుగా నియోజకవర్గ ఎంఈఎఫ్ కోశాధికారి పరుసు శ్రీహరి మాదిగ, ఎంఎస్‌సి నియోజకవర్గం అధ్యక్షులు కావలి బోగోలు మండలం ప్రచార సభ్యులు అక్కిలగుంట యేసురత్నంవం మాదిగ, ఎంఎస్‌సి ఉపాధ్యక్షులు ప్రచార టీం సభ్యులు కత్తి శివ మాదిగ పాల్గొన్నారు. గోటు విలేజ్ కార్యక్రమానికి సంబందించిన మూడు అంశాలపై మాట్లాడుతూ గ్రామాల్లో మధ్యలో చదువు ఆపిన విద్యార్థులు ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు, చదువుకొని సుదీర్ఘంగా 30ఏళ్ళు పోరాటం చేసి సాధించుకున్న రిజర్వేషన్లు ప్రతి మాదిగ బిడ్డ కూడా గుర్తించి విద్య, ఉద్యోగ అవకాశాలు వైపు ముందుకు సాగాలని కోరారు. జూలై7న 32వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి పల్లెలో పండగ వాతావరణం కల్పించే విధంగా నిర్వహించాలని తెలిపారు. అదే విధంగా మాదిగ జాతిని చైతన్యం చేసి ముందుకు సాగాలని తెలిపారు. గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లిటిల్ ఏంజెల్స్ పాఠశాలలో ముందస్తు యోగ డే దినోత్సవ వేడుకలు




**గూడూరు, జూన్ 20, ప్రభాతవార్త :** గూడూరు పట్టణ సమీపంలోని శారదా నగర్‌లో ఉన్న లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ పాఠశాలలో ఆదివారం యోగా డే పురస్కరించుకొని ముందస్తు యోగా డే వేడుకలు శనివారం పాఠశాల మైదాన ప్రాంగణంలో విద్యార్థులచే నిర్వహించారు. ముందుగా విద్యార్థులచే పలు యోగ ఆసనాలు వేయించి యోగ వలన కలిగే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కరస్పాండెంట్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ యోగా వలన అనేక లాభాలు ఉన్నాయన్నారు. యోగ చేయడం వలన శారీరిక దృఢత్వంతో పాటు అనారోగ్యాల బారిన పడకుండా నిత్య ఆరోగ్యవంతులుగా ఉంటారని పేర్కొన్నారు. అదే విధంగా యోగా చేయడం వలన మానసిక ఒత్తిళ్లకు దూరంగా ఉంటూ నిత్యం ప్రశాంత వాతావరణంలో జీవించేందుకు యోగ ఎంతో దోహదపడుతుందన్నారు. యోగ వలన శరీరం కూడా ఎంతో సునాయాసంగా ఉంటూ ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా శరీరం ఉంటుందని ఆయన వివరించారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ చిన్నతనం నుండే యోగాసనాలపై శ్రద్ధ చూపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ సుధేష్ణ,పాఠశాల ప్రిన్సిపల్ నమశివాయ, హెడ్మాస్టర్ సురేష్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ పరిసరాల ను పరిశుభ్రంగా ఉంచు కోవాలి



**గూడూరు, జూన్ 20, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, కందుకూరు నియోజకవర్గ పరిశీలకులు మట్టం శ్రావణి రెడ్డి పేర్కొన్నారు. కందుకూరులో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావుతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టణాల్లో పారిశుధ్యం మెరుగుపరచడం కోసం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, నాయకులు, అధికారులు సమిష్టి కృషితో సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం అన్నదాత సుఖీ భవ కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక అధికారులు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఎరువుల నిల్వ - రిటైలర్ లైసెన్స్ రద్దు



**నెల్లూరు, జూన్ 20, ప్రభాతవార్త – అగ్రికల్చర్ :** నెల్లూరు జిల్లా చేజర్ల మండలం ఆదురుపల్లి గ్రామంలోని శ్రీ వీరాంజనేయ ఏజెన్సీస్ పై నిర్వహించిన ఆకస్మిక తనిఖీలలో భారీ స్థాయిలో అక్రమ ఎరువుల నిల్వ బయటపడిన నేపథ్యంలో సంబంధిత రిటైలర్ ఎరువుల లైసెన్స్‌ను రద్దు చేస్తున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి పి. సత్యవాణి తెలిపారు. ఈనెల 18వ తేదీన మండల వ్యవసాయ అధికారి, చేజర్ల మరియు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల సంయుక్త బృందం శ్రీ వీరాంజనేయ ఏజెన్సీస్ గోదాం, దుకాణంపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా, అనుమతులు లేకుండా మొత్తం 1923 బస్తాల యూరియా మరియు ఇతర కాంప్లెక్స్ ఎరువులు అక్రమంగా నిల్వ ఉంచినట్లు గుర్తించడం జరిగిందని తెలిపారు . స్వాధీనం చేసిన ఎరువుల విలువ సుమారు రూ.12.89 లక్షలు గా అంచనా వేశారు. ఈ ఘటనపై సంబంధిత డీలర్‌కు షోకాజ్ నోటీసు జారీ చేయగా, ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ 1985 నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి చట్టపరమైన చర్యలు ప్రారంభించినట్టు తెలిపారు. అదే విధంగా సంబంధిత ఎరువుల రిటైలర్ లైసెన్స్ రద్దు చేస్తున్నట్లు డిఏఒ కార్యాలయం వెల్లడించింది. జిల్లాలోని అన్ని ఎరువుల రిటైలర్లు, డీలర్లు, నిల్వదారులు ప్రభుత్వం నిర్దేశించిన ఎఫ్‌సిఒ 1985 నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి పి. సత్యవాణి హెచ్చరించారు. అనుమతి లేకుండా ఎరువుల నిల్వ, బ్లాక్ మార్కెటింగ్, అధిక ధరలకు విక్రయం, స్టాక్ వివరాలు నమోదు చేయకపోవడం వంటి అక్రమాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు అవసరమైన ఎరువులు పారద ర్శకంగా, సరైన ధరలకు అందేలా జిల్లా వ్యవసాయ శాఖ నిరంతరం తనిఖీలు నిర్వహిస్తోందని డిఏఒ పేర్కొన్నారు.

## చేనేతల ధర్నాను జయప్రదం చేయండి



**నెల్లూరు, జూన్ 20, ప్రభాతవార్త – అగ్రికల్చర్ :** చేనేతల న్యాయమైన డిమాండ్ల సాధనకై, రేపు అనగా సోమవారం తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా నాయకులు కటికాల వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. శనివారం నెల్లూరు మన హాస్పిటల్‌లోని కార్యాలయంలో చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ నేతలు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కటికాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు. చేనేతలకు 200 యూనిట్ల విద్యుత్తు మినహాయిస్తే ఇతర హామీలను పట్టించుకోలేదన్నారు. నేతన్న నేస్తం 25000, జీఎస్టీ రద్దు, సొసైటీలకు ఇవ్వాల్సిన బకాయిలు, 50 సంవత్సరాల వృద్ధులకు పెన్షన్లు లాంటి డిమాండ్లపై సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. నెల్లూరులో జరిగే ధర్నాను చేనేత కార్మికులు, శ్రేయోభిలాషులు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత ఐక్య కార్యాచరణ రాష్ట్ర కమిటీ సభ్యులు పముజుల హరి, జిల్లా నాయకులు డాక్టర్ మారం సుధాకర్, బడతల ప్రభాకర్ పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**కావలి, జూన్ 20 ప్రభాతవార్త :** ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరి ంచాలని, కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ కార్మికులను పర్మనెంట్ చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సమితి ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ మేనేజర్ ఫణికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా కార్యదర్శి యనమల మధు, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి మల్లి అంకయ్య, గౌరవ అధ్యక్షులు మండ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం 12వ పిఆర్‌సి కమిషన్ ఏర్పాటుచేయాలని, 60ఏళ్ళు నిండిన కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్ కల్పించాలని, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులను పర్మనెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని తెలిపారు. స్వీపర్లకు,పార్కు కూలీలకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ఎండ్లూరి ఆదినారాయణ, గౌరవ సలహాదారుడు బిల్లా పురుషోత్తం, సిపిఐ డివిజన్ కార్యదర్శి కె.నాగఉరాజు, సహాయ కార్యదర్శి దమ్ము దర్గాబాబు, బండా రాజేష్, ప్రభావతి, లక్ష్మమ్మ, కొండయ్య, బోయేసు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైకిల్స్ పంపిణీ చేసిన సిద్దు



**కావలి, జూన్ 20 ప్రభాతవార్త :** కావలి జనసేన పార్టీ నాయకులు సిద్దు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతిలో మొదటిస్థానం వచ్చిన విద్యార్థులకు సైకిళ్ళను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 13ఏళ్ళుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ పేద విద్యార్థులకు, క్రీడాకారులకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు, నాయకులు నరేంద్ర నాయుడు, మీనస్, మదు, గణేష్, సాయి శ్రీకాంత్, వంశీ, మార్కెండేయులు పాల్గొన్నారు.

## విద్యుత్ భవన్ వద్ద అక్రమ ఆక్రమణల తొలగింపు

– ట్రాఫిక్ కష్టాలు తీర్చిన అధికారులు

**నెల్లూరు క్రైం, జూన్ 20, ప్రభాతవార్త :** నెల్లూరు నగరంలోని రద్దీ ప్రాంతమైన దర్గామిట్ట వద్ద గల విద్యుత్ భవన్ ఆవరణలో ఎన్నాళ్లుగానో తిష్టవేసిన అక్రమ ఆక్రమణలను అధికారులు శనివారం పక్కా ప్రణాళికతో తొలగించారు. ట్రాఫిక్‌కు తీవ్ర ఆటంకంగా మారిన చిరు వ్యాపారాల తొలగింపుతో స్థానికులు, వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు. విద్యుత్ భవన్ ప్రధాన గేటుకు, ప్రహరీ గోడకు ఆనుకుని గత కొంతకాలంగా టిఫిన్ సెంటర్లు, కూరగాయలు, పండ్ల దుకాణాలు అడ్డదిడ్డంగా వెలిశాయి. రోడ్డుపైనే వ్యాపారాలు కొనసాగుతుండటంతో, విద్యుత్ భవనానికి వచ్చే అధికారులు, సిబ్బందితో పాటు, దర్గామిట్ట ప్రధాన రహదారిపై ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ముఖ్యంగా పీక్ అవర్స్‌లో ఇక్కడ ట్రాఫిక్ జామ్ కావడం నిత్యకృత్యంగా మారింది. పాదచారులకు కూడా నడిచేందుకు వీలు లేకుండా దుకాణదారులు రోడ్డును ఆక్రమించడంతో స్థానికులు, వాహనదారులు పదే పదే ఫిర్యాదులు చేశారు. ప్రజల ఇబ్బందులతో పాటు సంస్థ ఎదుట ఆక్రమణలు రోజురోజుకీ పెరిగిపోతున్న వైనాన్ని గుర్తించిన విద్యుత్ భవన్ అధికారులు, ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలీసుల సహకారంతో రంగంలోకి దిగారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్న పోలీసులు, దుకాణదారులను అక్కడి నుండి ఖాళీ చేయించారు. రోడ్డుకు అడ్డంగా ఉన్న రేకుల షెడ్లను, తోపుడు బండ్లను తొలగించి, విద్యుత్ భవన్ పరిసరాలను శుభ్రం చేశారు.– హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు ఎన్నాళ్లుగానో వేధిస్తున్న ఈ ఆక్రమణల సమస్య పరిష్కారం కావడంతో స్థానిక వ్యాపారులు, వాహనదారులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు వెడల్పుగా మారడంతో ప్రయాణం సులభతరం అవుతుందని, అధికారులు తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయమని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో తిరిగి ఇక్కడ ఆక్రమణలు జరగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవతో రైతులకు రూ.18.50 కోట్ల భరోసా



**తోటపల్లి గూడూరు, జూన్ 20, ప్రభాతవార్త :** పీఎం కిసాన్–అన్నదాత సుఖీభవ నాలుగో విడత నిధుల విడుదల సందర్భంగా తోటపల్లి గూడూరు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిధుల విడుదల కార్యక్రమాన్ని నాయకులు, రైతులతో కలిసి డిజిటల్ స్క్రీన్‌పై వీక్షించారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని 27,958 మంది రైతుల ఖాతాల్లో రూ.18.50 కోట్లు జమయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు. ఒక్కో రైతుకు పీఎం కిసాన్ కింద రూ.2 వేలు, అన్నదాత సుఖీభవ కింద రూ.5 వేలు కలిపి మొత్తం రూ.7 వేలు అందినట్లు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వ్యవసాయ శాఖకు ప్రాధాన్యం తగ్గిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత యాంత్రీకరణ, బిందు తుంపర్ల సేద్యం, భూసార పరీక్షలు, సూక్ష్మ పోషకాల పంపిణీ వంటి కార్యక్రమాలు పునరుద్ధరించబడినట్లు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. రైతులకు అవసరమైన యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, నీటి వినియోగంలో రైతులు, నీటి సంఘాలు, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గతంలో రైతు భరోసా కింద రూ.7,500 మాత్రమే అందించగా, ప్రస్తుతం అన్నదాత సుఖీభవ ద్వారా ఏడాదికి రూ.14 వేల సాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో మండలంలో రోడ్లు, డ్రైన్లు సహా అనేక అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బొమ్మి సురేంద్ర, సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కోణతం రఘుబాబు, మన్నెం జితేంద్ర గౌడ్, కోడూరు శ్రీనివాసులు రెడ్డి. రాష్ట్ర నూర్ భాషా డైరెక్టర్ షేక్ అల్తాఫ్, సన్నారెడ్డి సురేష్ రెడ్డి, చింతా సీతారామయ్య, తోటపల్లి రామ్మోహన్ నాయుడు, మధుసూదన్ గౌడ్, కమతం నాగేంద్ర, మాగుంట రమణారెడ్డి, గూడూరు నారాయణ, స్థానిక టీడీపీ నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రజలు భాగస్వాములు కావాలి



**నెల్లూరు, జూన్ 20, ప్రభాతవార్త – వైద్యం :** ప్రజలు తమ దైనందిన జీవితంలో కనీస వ్యాయామం చేయడంతో పాటు, యోగాను జీవితంలో ఒక భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యవంతులుగా ఉండవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి వి. సుజాత పిలుపునిచ్చారు. శనివారం నెల్లూరులోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా డాక్టర్ వి.సుజాత ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు వ్యాయామం పట్ల కనీస శ్రద్ధ చూపకపోవడం ఒత్తిడి జీవితం గడపడం వంటి వాటి కారణంగా మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధుల బారిన పడుతున్నారని వీటికి గురికాకుండా ఉండాలంటే ప్రతిరోజు నడక మరియు యోగాసనాలు అవలంబించ వలసిందిగా ప్రజలకు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆ కార్యక్రమంలో ఆదివారం ప్రజలను భాగస్వాములను చేసి యోగ పై విస్తృత అవగాహన కల్పించవలసిందిగా ఆదేశించారు. యోగ పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు కొనసాగించాలని మరియు ప్రతిరోజు యోగాసనాలు ఆచరించేలా వారి దైనందిన జీవితంలో యోగా ఒక భాగం అయ్యేలా ప్రజలను చైతన్యవంతులు చేయాలని వైద్య ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఐఒ డాక్టర్ ఏ. ఉమామహేశ్వరి, డిఎన్ఎంఓ డాక్టర్ రమేష్, డిపిఎంఒ డాక్టర్ సునీల్, ఎన్‌సిడిపిఒ డాక్టర్ అంసుధర్ , డెమో డాక్టర్ కే కనక రత్నం, డిఎంఒ సింహాచలం, ఏవో నిశాంత్ రెడ్డి, రమేష్, వివిధ విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

### కార్పోరేషన్ స్థలాలను ఆక్రమించి రోడ్లపై ఎలాంటి శాశ్వత నిర్మాణాను చేపట్టరాదు

టౌన్‌ప్లానింగ్ అధికారులు హెచ్చరిక





**నెల్లూరు కార్పోరేషన్, జూన్ 20 ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ.నందన్ ఆధ్వర్యంలో నగరంలోని కరెంటు కార్యాలయం సెంటర్, నవాబుపేట పుల్లమ్మ సత్రం ప్రాంతాలలో రోడ్డు ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టి, తిరిగి ఎలాంటి జరగకుండా ఉండాలి శనివారం హెచ్చరించారు. ప్రభుత్వ స్థలాలు, ఆర్అండ్‌బి రోడ్ల స్థలాలను ఆక్రమించి రోడ్లపై ఎలాంటి శాశ్వత నిర్మాణాలను చేపట్టరాదని హెచ్చరించారు. ఈ సందర్భంగా కమిషనర్ స్థానిక ప్రజలకు అలా ఆక్రమంగా వెలిస్తే తప్పని సరిగా తొలగించేస్తామని తెలిపారు. నిర్దేశించిన రోడ్డు మార్జిన్‌లోపు వ్యాపారస్తులు వర్తకాలు నిర్వహిం చుకోవాలని తెలిపారు. రోడ్డు ఆక్రమణల తొలగింపు కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ అసిస్టెంట్ సిటీ ప్లానర్ వేణు, టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**దగదర్తి, జూన్ 20, ప్రభాతవార్త :** దగదర్తి మండలం మనుబోలుపాడు గ్రామంలో దగదర్తి మండల ఇన్‌చార్జి పమిడి రవికుమార్ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పాల్గొన్నారు. జాతీయ రహదారి బోగోలు మండలం తిప్ప దగ్గర నుండి ఏఎస్‌పేట మండలం హాసనపురం వరకు తారు రోడ్డు, సిమెంటు రోడ్ల అభివృద్ధి పనులకు రూ.3,50,00,000 వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని, ఈ రహదారి అభివృద్ధి పనులు పూర్తయిన అనంతరం ఈ ప్రాంత ప్రజలకు ప్రయాణ సౌకర్యం మరింత మెరుగుపడుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తమ వంతు కట్టుబడి ఉన్నామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులుపమిడి రవికుమార్ చౌదరి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేడుకగా సాయిబాబా గ్రామోత్సవం



**సంగం జూన్ 19 ప్రభాతవార్త :** సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలో శనివారం వేడుకగా సాయిబాబా గ్రామోత్సవం నిర్వహించారు.స్వామి వారిని గజమాలలతో అలంకరించారు. స్వామి వారి గ్రామంలోని అన్ని వీధులలో వేడుకగా జరిగింది. కార్యక్రమాన్ని కార్యక్రమ నిర్వాహకులు ఆనం ప్రసాద్‌రెడ్డి పర్యవేక్షించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

## పేద ప్రజలకు సేవే పరమార్ధంగా వీపీఆర్ ఫౌండేషన్



**కోవూరు, జూన్ 20 ప్రభాతవార్త :** వీపీఆర్ దంపతులు వీపీఆర్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి తద్వారా ఇప్పటికే జిల్లాలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ ముందుకు సాగుతున్నారని ఎంపీపీ టి. పార్వతి అన్నారు. కోవూరు మండలం వేగూరు గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో శనివారం వీపీఆర్ నేత్ర ద్వారా కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీపీఆర్ దంపతులు రాజకీయాలకు రాకమునుపే అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్నారని, ప్రస్తుతం వీపీఆర్ నేత్ర ద్వారా జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఉన్న ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఆపరేషన్లు, కంటి అద్దాలు పంపిణీ చేస్తున్నారన్నారు. ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్తే వేలాది రూపాయలు ఖర్చు చేసే కంటి ఆపరేషన్లు, కంటి అద్దాలు కూడా వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా అందజేస్తున్నారన్నారు. వీపీఆర్ విద్య ద్వారా పేద విద్యార్థులకు, ఉచిత విద్య, యువతను ప్రోత్సహించేందుకు క్రీడా పరికరాలు అందజేస్తున్నారన్నారు. ఇటువంటి మంచి సేవలు చేస్తున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిలను ప్రజలు ఎంతగానో ఆదరిస్తున్నారన్నారు. సోమవారం వేగూరు పంచాయతీ పరిధిలోని వసంత పురం గ్రామంలో వీపీఆర్ నేత్ర బస్సు కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆయా ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు సునీల్‌రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు వేగూరు సుబ్బానాయుడు, కరేటి శ్రీనివాసులు, అమరావతి, తదితరులు ఉన్నారు.

## స్వచ్ఛ గ్రామాలకు ప్రజలు సహకరించాలి



**కోవూరు, జూన్ 20 ప్రభాతవార్త :** గ్రామాలు పూర్తిస్థాయిలో స్వచ్ఛ గ్రామాలుగా మారేందుకు ప్రజలు తమవంతుగా సహకరించాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరులోని తాలూకా కార్యాలయ ప్రాంగణంలో శనివారం క్లీనప్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ చెత్తా చెదారాలను ఎక్కడంటే అక్కడ పడవేయకుండా పంచాయతీ ఏర్పాటు చేసిన చెత్త కుండీలను మీ ఇంటికి వచ్చే గ్రీన్ అంబాసిడర్లకు తడిచెత్త పొడి చెత్త రూపంలో అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

## ఘనంగా రెవెన్యూ డే వేడుకలు



**కోవూరు, జూన్ 20 ప్రభాతవార్త :** కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం రెవెన్యూ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకరున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహ సీల్దార్ బషీర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వ 1786 జూన్ 20వ తేదిన మొట్టమొదటి రెవెన్యూ బోర్డు ఏర్పాటు అయిందని, దీనిని గుర్తు చేసుకుంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి ఏటా ఇదే రోజున రెవెన్యూ దినోత్సవం జరపాలని నిర్ణయించిందన్నారు. ఇప్పటికే రెవెన్యూకు సంబంధించి రికార్డులు , భూముల వివరాలు, ఆన్‌లైన్‌లో పొందుపరచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమలంఓ రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ సురేష్, సీనియర్ సహాయకులు రమణయ్య, శ్రీనాథ్, ఆర్ఐలు చాణుక్య, పద్మావతి, జూనియర్ అసిస్టెంట్లు, తదితరులు ఉన్నారు.

## యోగాను దినచర్యలో ఒక భాగంగా తీసుకోవాలి



**కోవూరు, జూన్ 20 ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థి యోగాను తమ దినచర్యలో భాగంగా తీసుకోవాలని నారాయణ ఆంగ్ల మాద్యమ పాఠశాల ప్రిన్సిపాల్ హర్షిత రెడ్డి తెలిపారు. కోవూరులోని నారాయణ ఆంగ్ల మాద్యమ పాఠశాలలో శనివారం యోగా కార్యక్రమాలను విద్యార్థులచేత, తల్లిదండ్రుల చేత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ యోగాడే, ఫాదర్స్ డే, మ్యూజిక్ డే సందర్భాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాలను నిర్వమించడం జరిగిందన్నారు. యోగా వలన అనేక ఆరోగ్యకరమైన ప్రయోజనాలు ఉన్నాయన్నారు. క్రమం తప్పకుండా యోగా చేయడం వలన బీపీ కూడా అదుపులో ఉంటుందన్నారు. నారాయణ విద్యాసంస్థల జీఎం విజయభాస్కర్‌రెడ్డి సూచనల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఇందుకు సహకరించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన యోగా కార్యక్రమాలు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకున్నాయి.

## ఎస్ఐఆర్‌కు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలి



**కోవూరు, జూన్ 20 ప్రభాతవార్త :** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 116–కోవూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ప్రారంభమైందని, దీనికి నియోజకవర్గంలోని అన్ని మండలాల ఓటర్లు ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద బీఎల్‌వోలకు పూర్తిస్థాయిలో సహకరించాలని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య అన్నారు. ప్రతి ఓటరుకు బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తున్నారని, దీనిని ప్రతి ఓటరు పూర్తిగా చదివి దానికి సంబంధించిన సమాచారాన్ని బీఎల్‌వోలకు అందజేయాలన్నారు. ఇప్పటివరకు కోవూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సంబంధించి రెండు లక్షల 69 వేల 146 ఓట్లకు గానూ ఇప్పటివరకు నియోజకవర్గంలో 76446 ఎన్యుమరేషన్ ఫారాలను ఓటర్లకు అందజేయడం జరిగిందన్నారు. తప్పుఒప్పులు లేని ఓటరు జాబితా తయారీకి ప్రతి ఓటరు పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం భేష్



**కోవూరు, జూన్ 20 ప్రభాతవార్త :** కోవూరు మండలం వేగూరు గ్రామ పంచాయతీ పాఠశాలలో జరుగుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం మండల పరిషత్ అధ్యక్షురాలు పార్వతిఆకస్మికంగా పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు అందించిన భోజనాన్ని స్వయంగా చూసి వారిని అభినందించారు. మెనూను సక్రమంగా అమలు చేస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయి కూడా అభినందించారు. ఇదేస్ఫూర్తిని నిరంతరం కొనసాగించాలని నిర్వాహకులకు సూచనలు ఇచ్చారు. పాలన ప్రారంభించిన ఏడాదిలోపే మధ్యాహ్న భోజన పథకానికి ప్రభుత్వం సన్నబియ్యం అందించింది. ఇటువంటి పరిస్థితుల్లో పెరిగిన నిత్యావసర ధరలను దృష్టిలో పెట్టుకుని వంట చార్జీలను కూడా పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో మధ్యాహ్న భోజన పథకం మరింత రుచిగా నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించేలా చర్యలు ప్రైవేట్ పాఠశాలలో కూడా లేని వసతులు ఈ పాఠశాలలో ఉన్నాయని, ఇటువంటి మంచి అవకాశాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు

## పాఠశాలల్లో మౌళిక వసతులు మెరుగుపరచాలంటూ డిఈఓకు వినతి



**నెల్లూరు,జూన్12 ప్రభాతవార్త–విద్య :** జిల్లాలోని పాఠశాలల్లో మౌళిక వసతులు మెరుగుపరచాలని కోరుతూ శనివారం ప్రజాసత్తా నిర్వాహకులు పులగర శోభన్‌బాబు జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీరావును ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పులగర మాట్లాడుతు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలన్నారు. మౌళిక వసతులను మరింత మెరుగు పరచాలని, ప్రభుత్వ, ప్రయివేట్ హాస్టల్స్‌పై నిత్యం పర్యవేక్షణ ఉండాలన్నారు. తల్లిదండ్రుల, ఉపాద్యాయల కలయికతో కమిటీలను రాజకీయాలకు అతీతంగా ఏర్పాటుచేయ్యాలని కోరారు. విద్యాలయాల్లో విద్యతోపాటూ ఆటలు, పాటలకు తగిన ప్రాదాన్యత ఇవ్వాలని, తమిళనాడు తరహాలో ఫీజులను నియంత్రించాలన్నారు. ఫీజులను నియంత్రించే కమిటీల్లో విద్యాశాఖ అధికారులతోపాటూ, విశ్రాంత న్యాయమూర్తులు, రెవెన్యూ అధికారులు, స్వచంధ సంస్థల నిర్వాహకులు ఉండేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాసత్తా నాయకులు దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు అవగాహ సదస్సు

**నెల్లూరు,జూన్20 ప్రభాతవార్త–విద్య :** ఈనెల 23న నగరంలోని స్థానిక ఆర్టీసీ ప్రధాన బస్టాండులో జిల్లా వ్యాప్తంగా సంస్థ పరిధిలో ఖాళీగా ఉన్న స్థలాలను వ్యాపారాల నిమిత్తం లీజుకు ఇచ్చే అంశంపై ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు అవగాహన సదస్సును నిర్వహించనున్నామని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ షేక్.షమీమ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీ నెల్లూరు రీజియన్ పరిధిలో ఆత్మకూరు డిపో బస్టాండు, కోవూరు బస్టాండు, గూడూరు బస్టాండు, మనుబోలు బస్టాండు, రాపూరూ గ్యారేజీ వంటి నెల్లూరు జోన్ 3 పరిధిలోని 34 స్ధలాల గురించి అవగాహన కల్పించటం జరుగుతుందన్నారు. లీజుకు తీసుకోవాలనుకునే వారు జులై3నుండి దరఖాస్తులను సమర్పించాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు ఆయా డిపోల్లోని ఆర్టీసీ అధికారులతో మాట్లాడాలని, ఆమే కోరారు.

## రామసాగరం స్వర్ణగ్రామం పరిశీలన



**సైదాపురం, జూన్ 20, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రామసాగరం గ్రామంలో ఉన్న స్వర్ణ గ్రామాన్ని ఎంపీడీవో ఎంవీ రామ్మోహన్‌రెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా హాజరు పట్టికలు, పలు రికార్డులను తనిఖీ చేశారు. యోగాంధ్ర, అక్షరాంధ్ర, తల్లికి వందనం, సర్ గురించి సిబ్బందితో ఆయన సమీక్షించారు.

## ప్రతి ఫీడర్‌కు ఎనర్జీ ఆడిట్ తప్పనిసరిగా నిర్వహించాలి



**నెల్లూరు, జూన్ 20, ప్రభాతవార్త - వైద్యం :** పతి ఫీడర్‌కు ఎనర్జీ ఆడిట్ తప్పనిసరిగా నిర్వహించాలని సీజీఎం ఆదిశేషయ్య పేర్కొన్నారు. శనివారం దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ కె.ఆదిశేషయ్య నెల్లూరు టౌన్, నెల్లూరు రూరల్ డివిజన్ అధికారులతో ఎనర్జీ ఆడిట్‌పై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ పంపిణీ వ్యవస్థలో ఎనర్జీ ఆడిట్ కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి ఫీడర్‌కు సంబంధించి ఎనర్జీ ఆడిట్‌ను తప్పనిసరిగా నిర్వహించి అధికారులు నిరంతరం సమీక్షించుకోవాలని ఆదేశించారు. ఒక ఫీడర్ ద్వారా సంస్థ ఎంత మేరకు విద్యుత్ సరఫరా చేస్తోంది, దానికి అనుగుణంగా ఎంత రెవెన్యూ వస్తోంది, ఎంత మేర నష్టం జరుగుతోంది అనే వివరాలు ఎనర్జీ ఆడిట్ ద్వారానే స్పష్టంగా తెలుసుకోవచ్చని తెలిపారు. ఎనర్జీ ఆడిట్‌ను నిర్లక్ష్యం చేస్తే సంస్థ ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని, దీర్ఘకాలంలో అది సంస్థ మనుగడకే ముప్పుగా మారవచ్చని హెచ్చరించారు. డివిజన్ పరిధిలో ఉన్న అన్ని డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్లకు సంబంధించిన సర్వీసులను పూర్తిస్థాయిలో మ్యాపింగ్ చేయాలని స్పష్టం చేశారు. పలు డీటీఆర్‌లకు ఇంకా సర్వీసుల మ్యాపింగ్ పూర్తి కాలేదని గుర్తించి, వెంటనే ఈ ప్రక్రియను పూర్తి చేయాలని, లేనిపక్షంలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. లైన్ లాస్ అధికంగా ఉన్న ఫీడర్లను ప్రత్యేకంగా పరిశీలించాలని సూచించారు. ఎనర్జీ ఆడిట్ సక్రమంగా నిర్వహిస్తే ఏ ఫీడర్‌లో ఎంత లాస్ జరుగుతోందో వెంటనే గుర్తించవచ్చని, అధిక లైన్ లాస్ ఉన్న ప్రాంతాల్లో విద్యుత్ చౌర్యం జరిగే అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. అందువల్ల డిపిఈ విజిలెన్స్ విభాగం అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించి విద్యుత్ చౌర్యాన్ని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రతి ఫీడర్‌లో పవర్ ఫ్యాక్టర్‌ను 0.99 స్థాయిలో నిర్వహించడం, అలాగే మీటర్డ్ సేల్స్‌ను 99 శాతం వరకు తప్పనిసరిగా కొనసాగించడం, ఫీడర్ లైన్ లాస్ 3 లోపల ఉండాలని ప్రతి సెక్షన్ ఆఫీసర్ మరియు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. ఈ రెండు అంశాలు సంస్థ రెవెన్యూ వృద్ధికి మరియు సిస్టమ్ సమర్థతకు కీలకమని పేర్కొన్నారు. నెగిటివ్ లాస్ ఫీడర్లు అధికంగా నమోదవుతున్న నేపథ్యంలో వాటిని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని, వెంటనే సర్వీసుల మ్యాపింగ్ పూర్తి చేసి సంబంధిత లోపాలను సరిదిద్దాలని అధికారులకు సూచించారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, సమర్థత పెంచడంలో ఎనర్జీ ఆడిట్ అత్యంత అవసరమని ఆయన స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శ్రీధర్, ప్రసాద్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు అశోక్, కిరణ్, అసిస్టెంట్ ఇంజనీర్లు మరియు జూనియర్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## గురునాథం కుటుంబ సభ్యులను పరామర్శించిన సిపిఎం నేతలు



**బుచ్చి జూన్ 19 ప్రభాతవార్త :** ముత్యాల గురునాథం కుటుంబసభ్యులను సిపిఎం పార్టీ జిల్లా నాయకులు పరామర్శించిభరోసా ఇచ్చారు. అక్రమంగా తప్పుడు కేసులు పెట్టి జైలో పెట్టిరని వారు విమర్శించారు. పార్టీ మీ వెంటే ఉంటుందని ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతు ప్రజా సమస్యల పరిష్కారానికి ఆందోళనలు చేస్తున్న నాయకులపై అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గం అని అన్నారు. రాబోయే పంచాయితీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అధికార పార్టీ నేతలు అక్రమకేసులు పెట్టి భయభ్రాంతుకు గురిచేయాలని కుంటే భయపడేది లేదన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మూలం రమేష్, కార్యవర్గ సభ్యులు, ఎం. మోహ న్‌రావు, కె.అజయ్‌కుమార్,జొన్నలగడ్డ వెంకమరాజు, గండవ రపు శ్రీనివాసులు, చల్లకొలుసు మల్లికార్జున, పోతంరెడ్డి శ్రీనివా సులు, మద్దిశెట్టి సురేష్,తంబి రమణయ్య, బిళ్ళా రఘురా మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## డబ్బులు అడిగితే మాపై దాడి చేశారు మాకు ప్రాణ హాని వుంది కాపాడండి



**బుచ్చి జూన్ 19 ప్రభాతవార్త :** మాకు రావాలసిన డబ్బులు అడిగితే గురునాథం,రాజేష్ తమపై దాడికి దిగారని బుచ్చిరెడ్డిపాళెంకి చెందిన గ్రంది వెంకటేశ్వర్లు, సుప్రియా మీడియా ముందు వాపోయారు. ఈసందర్బంగా జరిగిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడుతు 2017 సంవత్సరంలో తమ వద్ద ముత్యాల గురునాథం రాజేష్ 15 లక్షల రూపాయాలు అప్పుగా తీసుకున్నారని ప్రామసరీ నోటు కూడా ఉందన్నారు. పంట పండించిన తరువాత డబ్బులు ఇస్తానని చెప్పి తిప్పించుకొని డబ్బులు అడిగితే దాడికి దిగారని ఆరోపించారు. గతంలో పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని అన్నారు. పిజిఆర్ఎస్లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపించారని వారు తెలిపారు. తమకు డబ్బులు ఇప్పించాలని వారు కోరారు. వారి వల్ల మా కుటుంబానికి ప్రాణహాని వుందని తమకు రక్షణ కల్పించాలని వారు పోలీసులకు విజ్ఞప్తి చేశారు.


### గ్రామపంచాయతీ కార్యాలయం: వెంకన్నపాలెం
### ప్రకటన

ఇందుమూలముగా వెంకన్నపాలెం గ్రామ ప్రజలకు తెలియజేయడమేమనగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, తోటపల్లి గుడూరు మండలం, వెంకన్నపాలెం గ్రామపంచాయతీ పరిధిలో కాంట్రాక్టు సేవలను టెండర్ పద్ధతి ద్వారా ఈ క్రింద కనబరచిన పోస్టులను తేది 01.07.2026 నుండి తేది 30.06.2027 వరకు 1 సం॥ కాలము పాటు నియమించుచున్నారు.

1. కార్యాలయ పారిశుద్ధ్య నిర్వహణకు స్వీపర్లు - 1
2. మంచినీటి సరఫరాకు మోటారు ఆపరేటర్లు - 6
3. వీధి విద్యుత్ దీపముల నిర్వహణకు ఎలక్ట్రీషియన్ - 1
4. వీధి విద్యుత్ దీపముల నిర్వహణకు ఎలక్ట్రీషియన్ హెల్పర్ - 1
5. పంచాయతికి అవసరమైన శానిటేషన్ సామాగ్రి సప్లై చేయుటకు
6. పంచాయతికి అవసరమైన LF స్టేషనరీ సప్లై చేయుటకు.
7. పంచాయతికి అవసరమైన PWS సామాగ్రి సప్లై చేయుటకు
8. పంచాయతికి అవసరమైన మోటార్లకు సంబంధించిన వైర్లు, సామాగ్రి సప్లై చేయుటకు
9. పంచాయతికి అవసరమైన వీధి విద్యుత్ దీపముల సామాగ్రి సప్లై చేయుటకు

పైన కనబరచిన పోస్టులకుమరియు సామగ్రిని సప్లై చేయుటకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ టెండర్లను సీల్డ్ కవర్ నందు ఉంచి, తమ వివరాలను అర్జీ ద్వారా పొందుపరచి, ఒక్కో పోస్ట్‌నకు దారవత్తు రూ.200/- చెల్లించి రసీదును జతపరచి తేది 26-06-2026 మధ్యాహ్నం 2.00 గంటల లోపు పంచాయతీ కార్యాలయము నందు అందజేయవలసినదిగా తెలియజేయడమైనది.

పంచాయతీ అభివృద్ధి అధికారి, గ్రామపంచాయతీ కార్యాలయం, వెంకన్నపాలెం



### గ్రామ పంచాయితీ కార్యాలయం: కోడూరు
### ప్రకటన

ఇందుమూలముగా కోడూరు గ్రామ ప్రజలకు తెలియజేయడమేమనగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, తోటపల్లి గుడూరు మండలం, కోడూరు గ్రామపంచాయతీ పరిధిలో కాంట్రాక్టు సేవలను టెండర్ పద్ధతి ద్వారా ఈ క్రింద కనబరచిన పోస్టులను తేది 01.07.2026 నుండి తేది 30.06.2027 వరకు 1 సం॥ కాలము పాటు నియమించుచున్నారు.

1. కార్యాలయ పారిశుద్ధ్య నిర్వహణకు స్వీపర్లు -3
2. మంచినీటి సరఫరాకు మోటారు ఆపరేటర్లు -11
3. వీధి విద్యుత్ దీపముల నిర్వహణకు ఎలక్ట్రీషియన్ -2
4. వీధి విద్యుత్ దీపముల నిర్వహణకు ఎలక్ట్రీషియన్ హెల్పర్ -2
5. మంచినీటి సరఫరాకు పైప్ లైన్ నిర్వహణకు ప్లంబర్-2
6. పంచాయతికి అవసరమైన శానిటేషన్ సామాగ్రి సప్లై చేయుటకు
7. పంచాయతికి అవసరమైన LF స్టేషనరీ సప్లై చేయుటకు.
8. పంచాయతికి అవసరమైన PWS సామాగ్రి సప్లై చేయుటకు
9. పంచాయతికి అవసరమైన మోటార్లకు సంబంధించిన వైర్లు, సామాగ్రి సప్లై చేయుటకు
10. పంచాయతికి అవసరమైన వీధి విద్యుత్ దీపముల సామాగ్రి సప్లై చేయుటకు

పైన కనబరచిన పోస్టులకుమరియు సామగ్రిని సప్లై చేయుటకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ టెండర్లను సీల్డ్ కవర్ నందు ఉంచి, తమ వివరాలను అర్జీ ద్వారా పొందుపరచి, ఒక్కో పోస్ట్‌నకు దారవత్తు రూ.200/- చెల్లించి రసీదును జతపరచి తేది 26-06-2026 మధ్యాహ్నం 2.00 గంటల లోపు పంచాయతీ కార్యాలయము నందు అందజేయవలసినదిగా తెలియజేయడమైనది.

పంచాయతీ అభివృద్ధి అధికారి, గ్రామ పంచాయితీ కార్యాలయం, కోడూరు


## బెల్టుషాపులపై ఎక్సైజ్ శాఖ దాడులు

**ఆత్మకూరు ,జూన్20,ప్రభాతవార్త:** ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా శనివారం ఆత్మకూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ ఎం.వి.కృష్ణారావు తన సిబ్బందితో బెల్ట్‌షాపులపై దాడులు నిర్వహించారు. మధ్యాహ్నం 12.45గంటల సమయంలో ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నెల్లూరుపాళెంలోని హెచ్‌పి పెట్రోల్ బంక్ సమీపంలో ఎం.రవి వద్ద నుండి 180ఎంఎల్ పరిమాణం కలిగిన 6మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని రవిని అదుపులోకి తీసుకొని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఆత్మకూరులో కేసు నమోదు చేశారు. ఈదాడుల్లో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్ఐ వై.గౌతమ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమంలో ఓట్ల ధృవీకరణ చేపట్టిన బీజేపీ నాయకులు



**చేజర్ల, జూన్ 20, ప్రభాతవార్త :** కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా చేజర్ల మండలం మడపల్లి గ్రామ పంచాయతీలో శనివారం ఓట్ల ధృవీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని 272, 273 పోలింగ్ బూత్‌ల పరిధిలో ఓటర్ల వివరాల వెరిఫికేషన్ చేపట్టగా, ఈ కార్యక్రమంలో చేజర్ల మండల బీజేపీ యువమోర్చా అధ్యక్షుడు కుండా శివారెడ్డి, మడపల్లి గ్రామ బీజేపీ నాయకులు పాల్గొన్నారు. వారు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకునేలా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కుండా శివారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత అధిక సంఖ్యలో ఉన్నారని, అర్హత కలిగిన ప్రతి యువకుడు, యువతి ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి పౌరుడు తన ఓటును నమోదు చేసుకొని ఎన్నికల్లో పాల్గొనాలని సూచించారు. ఓటర్ల జాబితాలో పేర్లు లేని వారు, వివరాల్లో మార్పులు ఉన్న వారు సంబంధిత అధికారులను సంప్రదించి సవరణలు చేయించుకోవాలని తెలిపారు. ఎన్నికల కమీషన్ చేపట్టిన ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును పరిరక్షిం చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు జగ్గారెడ్డి, కార్యకర్తలు, గ్రామ స్తులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్తల ర్యాలీ




**కోట, జూన్ 20 ప్రభాతవార్త :** కోట మండలం గూడలి గ్రామంలో సిడిపిఓ మునికుమారి ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ బాల్య వివాహాలను గురించి వివరించారు. మూడేళ్లకు పైబడిన పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని కోరారు. అనంతరం గ్రామ పురవీధుల్లో అంగన్‌వాడీ పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ కవిత, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయండి

**కోట, జూన్ 20 ప్రభాతవార్త :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎంపిడిఓ ఆర్.దిలీప్‌కుమార్ కోరారు. శనివారం ఆయన తన కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారని తెలిపారు. యోగా ద్వారా శారీరక, మానసిక దృఢత్వంతో పాటు ఏకాగ్రత పెరుగుతుందన్నారు. యోగాలో పాల్గొనే వారి పేర్లను ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపారు. కోటలోని అంబేడ్కర్ గురుకుల కళాశాలలో యోగాంధ్ర కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## తీరంలో మళ్లీ తమిళనాడు బోట్లు

**కోట, జూన్ 20 ప్రభాతవార్త :** కోట మండలం కొత్తపట్నం పంచాయతీలోని సముద్రతీరంలో తమిళనాడు బోట్లు అక్రమంగా ప్రవేశిస్తున్నాయని గోవిందపల్లికి చెందిన మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సముద్రంలో వేట నిషేధం ఈ నెల 15తో పూర్తి కావడంతో ఈ నెల 16 నుంచి నిత్యం సముద్రంలో తమిళనాడు బోట్లు హల్‌చల్ చేస్తున్నాయని పేర్కొన్నారు. తాము సముద్రంలో చేపలను వేటాడే సందర్భంలో తమ వలలను ఆ బోట్లు లాగేస్తున్నాయని చెప్పారు. వేలాది రూపాయల వ్యయంతో వలలను కొనుగోలు చేసి వేటాడుతుంటే తమిళనాడు బోట్లు అల్లకల్లోలం చేస్తున్నాయని ఆరోపించారు. మెరైన్ పోలీసులు ఒక పక్క పెట్రోలింగ్ చేస్తున్నా వారి ఆగడాలు మితిమీరిపోతున్నాయని ఆరోపించారు. తమిళనాడు బోట్లు తమ ప్రాంతానికి రాకుండా చూడాలని జిల్లా కలెక్టర్‌ను పెదగోవిందపల్లిపాళెం పెదకాపు మస్తానయ్య కోరారు.

## ఘనంగా కొడవలూరులో రెవెన్యూ డే

### భూ రికార్డుల పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించిన తహశీల్దార్ స్ఫూర్తి రెడ్డి



**కొడవలూరు, జూన్ 20 ప్రభాతవార్త:** మండల తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ డేను తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ ప్రాముఖ్యత, భూ రికార్డుల నిర్వహణ, ప్రజలకు అందించే సేవలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి మాట్లాడుతూ భూములకు సంబంధించిన పట్టాదారు పాస్‌బుక్కులు, రిజిస్ట్రేషన్ పత్రాలు, వారసత్వ మార్పులు, సర్వే రికార్డులు తదితర ముఖ్యమైన పత్రాలను



భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. భూ వివాదాలు తలెత్తకుండా సంబంధిత రికార్డులను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలని తెలిపారు. ప్రజలకు ఆదాయ, నివాస, కుల ధ్రువీకరణ పత్రాల జారీ, భూ రికార్డుల నిర్వహణ, ప్రకృతి విపత్తుల సమయంలో నష్టాల అంచనా, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో రెవెన్యూ శాఖ కీలక బాధ్యతలు నిర్వహిస్తోందని వివరించారు. మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా రెవెన్యూ కార్యాలయాన్ని సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. రెవెన్యూ డే నిర్వహణ ద్వారా శాఖ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు భూ సంబంధిత అంశాలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ మహేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్లు అశ్విన్, ప్రసన్న, వీఆర్వోలు, వీఆర్ఏలు, రెవెన్యూ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మితంగా ఎరువులు.. మెరుగైన దిగుబడులు

### వెంకన్నపాలెంలో రైతు బచావో కార్యక్రమంలో శాస్త్రవేత్తల సూచనలు



**కొడవలూరు, జూన్ 20 ప్రభాతవార్త:** మండలంలోని వెంకన్నపాలెం గ్రామంలో శనివారం రైతు బచావో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త వినీత, శాస్త్రవేత్త మధుసూదన్‌రావు హాజరై రైతులకు పంటల సాగులో అనుసరించాల్సిన పలు మెళకువలను వివరించారు. ప్రధాన శాస్త్రవేత్త వినీత మాట్లాడుతూ, శాస్త్రవేత్తల సిఫార్సుల మేరకే రసాయన ఎరువులను వినియోగించాలని సూచించారు. విచ్చలవిడిగా ఎరువులు వాడడం వల్ల భూసారం తగ్గడంతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందని చెప్పారు. జీలుగ, జనుము, పిల్లిపెసర వంటి పచ్చిరొట్ట ఎరువులతో పాటు పీఎండీఎస్ కిట్లను వినియోగించడం ద్వారా భూసారాన్ని పెంపొందించుకోవచ్చని తెలిపారు. శాస్త్రవేత్త మధుసూదన్‌రావు మాట్లాడుతూ, అవసరమైనప్పుడు మాత్రమే పురుగుమందులను వినియోగించాలని రైతులకు సూచించారు. సస్యరక్షణ చర్యలకు ప్రాధాన్యం ఇస్తే తక్కువ ఖర్చుతో పంటలను సంరక్షించుకోవచ్చన్నారు. పొలాల్లో కలుపు మొక్కలు లేకుండా పంటను పరిశుభ్రంగా ఉంచితేనే ఆశించిన స్థాయిలో దిగుబడులు వస్తాయని వివరించారు. సహజ సాగు పద్ధతులు, సమతుల్య ఎరువుల వినియోగం, సమగ్ర సస్యరక్షణ చర్యలతో భూసారాన్ని కాపాడుకోవాలని శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ప్రతిజ్ఞతో ప్రారంభమైన రెవెన్యూ డే వేడుకలు




**విడవలూరు, జూన్ 20 ప్రభాతవార్త:** రెవెన్యూ డే సందర్భంగా విడవలూరులోని తహశీల్దార్ కార్యాలయంలో శనివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ ఏ. లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం రెవెన్యూ రికార్డులైన ఆర్ఎస్ఆర్, అడంగల్, పది(1) రిజిస్టర్ తదితర భూ రికార్డులను ప్రదర్శించి వాటి ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. గ్రామ రెవెన్యూ అధికారిగా సేవలందించి పదవీ విరమణ పొందిన పొనుగోటి రమణయ్యను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. భూ రికార్డుల పరిరక్షణ, నిర్వహణలో రెవెన్యూ శాఖ పాత్ర కీలకమని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప తహశీల్దార్ స్వర్ణలత, మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ అబ్దుస్ సలాం, కార్యాలయ సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ రెవెన్యూ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## యోగాసనాల వలన అనేక ఉపయోగాలు





**కోవూరు, జూన్ 20 ప్రభాతవార్త :** యోగాసనాలు చేయడం వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయని, క్రమం తప్పకుండా వీటిని నిర్వహించడం వలన ఆరోగ్య పరిస్థితి ఘననీయంగా మెరుగవుతుందని న్యూలిటిల్ ఫ్లవర్ ఆంగ్ల మాధ్యమ పాఠశాల కరస్పాండెంట్ వై. నందకిషోర్ తెలిపారు. కోవూరులోని కోనమ్మతోటలో ఉన్న న్యూలిటిల్ ఫ్లవర్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో శనివారం అంతర్జాతీయ యోగా వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు యోగాసనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడానికి భారతదేశం ప్రపంచానికి అందించిన అద్భుతమైన కానుక యోగా అన్నారు. యోగా చేయడం వలన ప్రాణామాయం ధ్యాన ఒత్తిడిని ఆందోళనను తగ్గిస్తాయన్నారు. క్రమం తప్పకుండా యోగా చేయడం వలన రక్తపోటు అదుపులో ఉండడమే కాకుండా గుండె ఆరోగ్యంగా పనిచేస్తుందన్నారు. సీనియర్ సహజ యోగా కోఆర్డినేటర్ అప్పల సుబ్బారావు మాట్లాడుతూ యోగాసనాలు చేయడం వలన జీర్ణక్రియ సక్రమంగా ఉండడమే కాకుండా ఆరోగ్య పరిస్థితి పూర్తిగా అదుపులో ఉండి శరీర భంగిమ పూర్తిగా మెరుగు అవుతుందన్నారు. ఈ సందర్భంగా సహజ యోగా ప్రక్రియ నిర్వాహకులు విద్యార్థులకు యోగాసనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 79 సంవత్సరాలు వయస్సు కలిగిన సుబ్బారావును ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం శాలువా, పుష్పగుచ్ఛంతో ప్రత్యేకంగా అభినందించారు. ఈ వయస్సులో కూడా సుబ్బారావు యోగాసనాలు చేయడం విద్యార్థులు ఆకళింపు చేసుకోవాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు కోటయ్య, ఇన్‌చార్జి విజయలక్ష్మి, బాల సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

## రవీంద్రరెడ్డిని పరామర్శించిన చేజర్ల



**కోవూరు, జూన్ 20 ప్రభాతవార్త :** కోవూరు మండలం పాటూరు గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకుడు రవీంద్రరెడ్డి సతీమణి ఇటీవల అనారోగ్యంతో మృతిచెం దారు.ఈ మేరకు శనివారం జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు రెడ్డి పాటూ రులోని రవీంద్రరెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయనను ఓదార్చి తన సానుభూతిని తెలిపారు. ఈ సమయంలో గుండె దిటవు చేసుకుని ధైర్యంగా ఉండాలని రవీంద్రరెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట విజయ్, మురళీకృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు సైకిల్స్ పంపిణీ చేసిన సిద్దు



**కావలి, జూన్ 20 ప్రభాతవార్త :** కావలి జనసేన పార్టీ నాయకులు సిద్దు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతిలో మొదటిస్థానం వచ్చిన విద్యార్థులకు సైకిళ్ళను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 13ఏళ్ళుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ పేద విద్యార్థులకు, క్రీడాకారులకు అండగా నిలుస్తున్నామని తెలిపారు . ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు, నాయకులు నరేంద్ర నాయుడు, మీనస్, మదు, గణేష్, సాయి శ్రీకాంత్, వంశీ, మార్కొండేయులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### - ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల ధర్నా



**గూడూరు, జూన్ 20, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ మునిసివల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర సమితి పిలుపు మేరకు మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గూడూరు మున్సిపల్ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కే. నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర వాప్తంగా పారిశుధ్య కార్మికుల కొరత తీవ్రంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశుధ్య, ఇంజనీరింగ్ విభాగ సేవలను థర్డ్ పార్టీ కాంట్రాక్టర్లకు అప్పచెప్పే విధానాలను విడనాడాలన్నారు. కోర్టు తీర్పు మేరకు ఒప్పంద, పొరుగు సేవల కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు బీ. గోపి మాట్లాడుతూ గూడూరు మునిసిపాలిటీలో కార్మికుల దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మునిసిపల్ కార్మికులకు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఇళ్ల స్థలాలు, ఇల్లు కేటాయించాలన్నారు. 1953 నుండి ఇప్పటివరకు ఉన్న అనవాయితీని పునరుద్ధరించి కార్మికులకు న్యాయం చేకూర్చాలన్నారు. చనిపోయిన, పదవి విరమణ పొందిన కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు కల్పించాలన్నారు. సంక్షేమ పథకాలన్నీ కార్మికులందరికీ అమలు చేయాలన్నారు. పెరుగుతున్న జనాభా, విస్తీర్ణం ప్రకారం అదనపు సిబ్బందిని నియమించాలన్నారు. గ్రాడ్యుటి చట్టం మేరకు కార్మికులందరికీ గ్రాడ్యుటిని అమలు చేయాలన్నారు. పీఆర్సీని నియమించి, 30 శాతం మధ్యంతర భృతిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. పర్మినెంట్ కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలు మొత్తం వెంటనే చెల్లించాలన్నారు. సమాన పనికి సమాన వేతనం కోర్టు తీర్పులను అనుసరించి చెల్లించాలన్నారు. జీవోఎంఎస్ 25 ప్రకారం మరణించిన కార్మికుల కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లించాలన్నారు. స్వీపింగ్ మిషన్లతో పని సక్రమంగా జరగడంలేదని, అధిక వ్యయం ఖర్చు పెట్టినా ఫలితం లేకుందన్నారు. ఆ స్థానంలో ఆ వ్యయంతో కార్మికులను నియమించి పనులు చేయించాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు మున్సిపల్ కార్యాలయం ఎదుట సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నినాదాలు ఇచ్చారు. అనంతరం మున్సిపల్ మేనేజర్ సోమశేఖర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, సహాయ కార్యదర్శి షేక్ జమాలుల్లా, పట్టణ కన్వీనర్ సునీల్ యాదాల, మున్సిపల్ కార్మిక సంఘం కార్యదర్శి రాఘవయ్య, నాయకులు సంపూర్ణమ్మ, ప్రభావతి, వెంకట కృష్ణ, ప్రసాద్, శ్రీలక్ష్మి, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి పీ.యస్వంత్, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కావలిలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**కావలి, జూన్ 20 ప్రభాతవార్త :** 30 రోజులు పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోంది. అందులో భాగంగానే ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ శ్రావన్‌కుమార్ సూచనలతో శనివారం క్లీన్‌స్వీప్ కార్యక్రమాన్ని అన్ని వార్డుల్లో నిర్వహించారు. 28వ వార్డులోని ఉదయగిరి రోడ్డు ఉత్తరం వైపు దుకాణ సముదాయాల వద్ద పరిశుభ్రంగా ఉండేందుకు బండలను తొలగించడం జరిగింది. మురుగనీరు సాఫీగా జరిగేందుకు చర్యలు తీసుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఫిరోజ్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ బషీర్, మున్సిపల్ సిబ్బంది, శానిటరీ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## అనధికార మద్యం దుకాణాలపై దాడులు

**కావలి, జూన్ 20 ప్రభాతవార్త :** మంగళగిరి డైరెక్టర్‌ఆఫ్‌ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆదేశాల మేరకు నెల్లూరు అసిస్టెంట్ కమిషనర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంటు వింగ్ పి.దయాసాగర్ పర్యవేక్షణలో స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ వెంకటరావు, సిబ్బందితో కలసి శనివారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఉదయగిరి ఫ్లైఓవర్ బ్రిడ్జివద్ద ఓ వ్యక్తి నుంచి 180 ఎంఎల్ 7మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకొని వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగింది. బహిరంగంగా మద్యం సేవిస్తున్న ఒకరిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడమైందన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ వి.ప్రసన్నకుమార్, హెడ్‌కానిస్టేబుల్, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## ఆరోగ్యంగా ఉండాలంటే యోగా అనివార్యం



**కావలి, జూన్ 20 ప్రభాతవార్త :** దేహం, మనసు ఏకకాలంలో ఆరోగ్యంగా ఉండాలంటే యోగా సాధన అనివార్యమని తెలుగు, సంస్కృత అకా డమి అధ్యక్షులు ఆర్‌డివిల్సన్ తెలిపారు. పట్టణంలోని బిజెపి కార్యాలయ ఆవరణంలో శని వారం జరిగిన ప్రపంచ యోగా దినోత్సవం సం దర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాలోగని మాట్లాడారు. ప్రపంచానికి యోగాను పరిచయం చేసింది భారత్‌యేనని తెలిపారు. యోగాతో మందులు వాడే అవసరం ఉండదన్నారు. దీర్ఘకాలిక వ్యాదులపై బీపి, షుగర్ వంటి అధికంగా వస్తున్నాయని యోగాతో ఇలాంటి వ్యాధులు కూడా దూరం అవుతాయన్నారు. భారత్ స్ఫూర్తితో ప్రపంచమంతా యో గాంధ్రాగా మారుతుంది అన్నారు. దీనికి కారణంగా ప్రధాని నరేంద్రమోడీయే అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్‌కుమార్, జిల్లా టెలికాం అడ్వైయిజరీ కమిటీ సభ్యులు కుట్టుబోయిన బ్రహ్మానందం, ఎస్‌సి మోర్చా రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు పరుసు వెంకటేశ్వర్లు, బీజెవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపోతుల సాయిక్రిష్ణ, సీనియర్ నాయకులు పాతపాటి వెంకటరమణారెడ్డి, వల్లెపు తిరుపతయ్య, వాయుగండ్ల సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ క్లీన్‌స్వీప్ కార్యక్రమం ముగింపు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ దినేష్



**నెల్లూరు కార్పొరేషన్, జూన్ 20 ప్రభాతవార్త :** ఏపి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్రా, స్వర్ణ ఆంధ్రా కార్యక్రమంలో భాగంబగా నెల్లూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా నిర్వహిస్తున్న క్లీన్‌స్వీప్ కార్యక్రమం ముగింపు సందర్భాన్ని పురస్కరించుకొని ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ దినేష్ ఆధ్వర్యంలో బారాషహీద్ దర్గా ప్రాంగణంలో పారిశుద్ధ్య నిర్వహణ పనులను శనివారం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక బారాషహీద్ దర్గా వద్ద జరగనున్న రొట్టెల పండగ నిర్వహణ కోసం అవసరమైన పారిశుద్ధ్య నిర్వహణ పనులను చేపట్టామని, సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందుస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. నెల రోజులుగా క్లీన్‌స్వీప్ కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టామని అందులో భాగంగానే ఈకార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. మొదటివారంలో నగరపాలక సంస్థ పరిధిలో బహిరంగ మలమూత్రాల విసర్జనను అరికట్టేందుకు పబ్లిక్ ప్రాంతాల్లో పాన్, గుట్కా ఉమ్మితో కూడిన మరకలు తొలగించామని, రెండవ వారంలో డ్రైను కాలువలను పరిపూర్ణంగా నిర్వహించేందుకు పూడికతీత పనులు చేపట్టామన్నారు. మూడవ వారంలో అపరిశుభ్రంగా ఉన్న కమర్షియల్ ప్రాంతాలను గుర్తించి అక్కడ పారిశుద్ధ్య పనులను చేపట్టిశాశ్వత పరిష్కారం అందించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. నాల్గవ వారంలో నగర వ్యాప్తంగా ప్రజామరుగుదొడ్ల నిర్వహణ తీరు పరిశీలించి అవసరమైన మేరకు పారిశుద్ధ్య నిర్వహన చేపట్టేలా ప్రణాళిక బద్ధంగా కృషి చేశామని డాక్టర్ దినేష్ పేర్కొన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని ప్రజాప్రతినిధులు, శానిటేషన్ విభాగం సూపర్‌వైజర్లు ఇన్స్‌పెక్టర్లు, వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యప్ప చరణ్‌రెడ్డి దాతృత్వం అభినందనీయం



**బుచ్చి జూన్ 19 ప్రభాతవార్త :** టిడిపి సీనియర్ నాయకులు దొడ్ల కోదండరామిరెడ్డి సోదరి కుమారుడు చిన్నారెడ్డి అయ్యప్ప చరణ్‌రెడ్డి దాతృత్వం అభినందనీయమని ఎంఇఒ దిలీప్‌కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.రామచంద్రాపురం స్కూల్ విద్యా ర్థు లకు నోటి బుక్స్,పలకలు, వాటర్ బాటిల్స్ అందిం చిన సందర్భంగా కోదండరామిరెడ్డి మాట్లాడుతు మా సోదరి కుమారుడు చిన్నారెడ్డి అయ్యప్పరెడ్డి చరణ్‌రెడ్డి ఇన్‌స్టాకప్పా కంపెనీ పేరుతో గత మూడు సంవత్సరాల నుండి విద్యార్థులకు ఇవి అందజేసున్నారని ఆయన తెలిపారు. ఈపాఠశాలలో విద్యార్థులకు ఏమి అవసరమైనా ఇస్తామని చెప్పారు.ఈ సందర్భంగా దొడ్ల కోదండరామిరెడ్డిని, బెజవాడ శ్రీనాద్‌రెడ్డిని శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. విద్యార్థులకు విద్యాసామాగ్రిని అందజేశారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కౌన్సిలర్ శ్రీదేవి, రామచంద్రారెడ్డి కోదండరామిరెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పి.వేదవతి, ఉపాధ్యాయులు అరుణకుమారి,బ్రహ్మారెడ్డి, రసూల్,.గంగాదర్, అహమదున్నీసా, తదితరులు పాల్గొన్నారు.పాఠశాల అభ్యున్నతికి కృషి చేస్తున్న గండికోట సుధీర్‌ని ప్రత్యేకంగా అభినందించారు.

### శ్రీసాయి స్మరణ్ దేవస్థానం 7వ వార్షికోత్సవ వేడుకలు హోమంలో పాల్గొన్న భక్త బృందం



**సంగం జూన్ 19 ప్రభాతవార్త :** సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలోని శ్రీసాయి స్మరణ్ దేవస్థానంలో 7వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఉదయం స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కలశాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కలిశాభిషేకం నిర్వహించారు. అత్యంత భక్తి శ్రద్ధల నడుమ హోమం నిర్వహించారు. పూజా అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని సాయిబాబాని దర్శించు కున్నారు. శ్రీసాయి సర్మణ్ దేవస్థానంప్రాంగణం సాయి నామ సంకీర్తనతో మారు మ్రోగింది.ఈకార్యక్రమ నిర్వాహకులుగా ఆనం ప్రసాద్‌రెడ్డి కుటుంబసభ్యులు వ్యవహరించారు.

## తహసిల్దారు కార్యాలయంలో ఘనంగా రెవిన్యూ డే



బుచ్చి జూన్ 19 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం తహసిల్దారు వారి కార్యాలయంలో ఘనంగా రెవిన్యూ డే వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు అందరికి రెవిన్యూడే శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సీనియర్ విఆర్‌ఒని శాలువా కప్పి సన్మానించారు. ఈకార్యక్రమంలో డిప్యూటి తహసిల్దారు మల్లికార్జున, విఆర్‌ఒలు ఎస్‌కె అక్రమ్, ఎస్.గోవర్ధన్, కె జైసీలా, జైకుమార్, జె ప్రకాష్, జి మూర్తి, ఎస్‌కె రజియా,తదితరులు పాల్గొన్నారు.

## మాధవ సేవ కంటే మానవసేవ గొప్పది ఎమ్మెల్యే



**కావలి, జూన్ 20 ప్రభాతవార్త :** మాదవ సేవ కంటే మావన సేవ గొప్పదని ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి తెలిపారు. కావలి రెడ్‌క్రాస్‌లో రోటరీక్లబ్ ఆధ్వర్యంలో బాలికలకు ఉచిత హెచ్పివి వ్యాక్సినేషన్ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో 1150మంది బాలికలకు ఉచితంగా ఈ వ్యాక్సిన్‌ను వేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్గొని వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించి వ్యాక్సినేషన్ వేయించుకున్నవారికి సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్‌క్రాస్, రోటరీ క్లబ్,ఐఎంఏ సేవలు అమోఘమని మీ కుటుంబంలో నేను ఒకరినిగా ఉంటూ నా సహాయ సహకారాలు అందిస్తానని వారిని మనస్ఫూర్తిగా అభిన దిస్తున్నా నన్నారు. ఏపిలో ముందుగా తాడేపల్లి, రెండవదిగా కావలి ప్రాంతంలో సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ కార్యక్రమానికి సేవా సంస్థలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కావలిలో సుమారు 13వేల మంది బాలికలు ఉన్నారని వారందరికి దశలవారీగా ఈ వ్యాక్సిన్ అందించాలన్నారు.ఈ వ్యాక్సిన్ వల్ల చిన్నారుల భవిష్యత్తు ఆరగ్య, భద్రతకు బలమైన పునాది అవుతుందన్నారు. ఆర్డీఓ ఎలీషాబాబు, రోటరీక్లబ్ అధ్యక్షులు ఎ.రమేష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి.రమేష్‌రెడ్డి, రోటరీక్లబ్ గవర్నర్ డాక్టర్ కె.మాధ వరెడ్డి, ఎం.వెంకటేశ్వర్‌రెడ్డి, కావలి ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రామస్వామి, కార్యదర్శి డాక్టర్ ప్రవీన్, రెడ్‌క్రాస్ ఛైర్మెన్ డి.రవిప్రకాష్, వైస్‌ఛైర్మెన్ హరినారపురెడ్డి, రోటరీక్లబ్ సభ్యులు, రెడ్‌క్రాస్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్.ఈ.ఐ.ఎల్ ఎనర్జీలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



**ముత్తుకూరు, జూన్ 20, ప్రభాతవార్త :** భారతదేశంలోని అతిపెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థలలో ఒకటైన ఎస్.ఈ.ఐ.ఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్, అంతర్జాతీయ యోగా దినోత్సవం 2026ను పురస్కరించుకుని యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సంస్థ సీఈఓ జన్మేజయ మహాపాత్ర, ఆరోగ్యం, శ్రేయస్సును పెంపొందించేందుకు యోగాను జీవితంలో భాగంగా స్వీకరించిన ఉద్యోగులను అభినందించారు. యోగా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతతను కూడా అందిస్తుందని, ఆరోగ్యకరమైన జీవనశైలికి ఇది ఎంతో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.

## గుండవోలు మలుపు వద్ద సిమెంటు లారీ బోల్తా



**గుండవోలు(రాపూరు), జూన్20ప్రభాతవార్త :** జాతియ రహదారి 565పై గుండవోలు గ్రామ మలుపు వద్ద శనివారం సెమెంటు లోడుతో వెళ్తున్న లారీ అదుపు తప్పి బోల్తా పడిన ఘటన చోటు చేసుకుంది. ఇందుకు సంబందించిన వివరాలు ఇలా వున్నాయి. కడపజిల్లా బనగానపల్లి నుంచి సిమెంటు లోడుతో చెన్నైకి వెళ్తున్న లారీ గుండవోలు మలుపు వద్దకు రాగానే డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో రోడ్డు పక్కకు లారీ దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ జకుల్ స్వల్పంగా గాయపడ్డాడు. ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు 108కు సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది గాయపడిన డ్రైవర్‌కు ప్రాథమిక చికిత్స అనంతరం రాపూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో కొంతసేపు ఈ ప్రాంతంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

## ఉద్యోగాల పేరుతో మోసం చేసిన లేడి కిలాడీ అరెస్టు

మొదటి పేజీ తరువాయి : సైదాపురం మండలం కలిచేడు గ్రామానికి చెందిన పూజారి చం దన అనే మహిళ కలువాయి మండలం చవటపల్లి గ్రామానికి చెందిన రజిత అలియాస్ రమ్య అనే తండ్రి వెంకటేశ్వర్లు అనే మహిళ తనకు స్టేట్ బ్యాంకులో ఉన్నత స్థాయి అధికారులతో పరిచయాలు ఉన్నాయని, వారి ద్వారా ఎస్‌బీఐలో జనరల్ మేనేజర్ ఉద్యోగం ఇప్పిస్తానని, పోలీసు వెర్ఫికేషన్, ఐడీ కార్డు, అపాయింట్‌మెంట్ లెటర్లు ఇప్పిస్తానని విడతల వారీగా రూ.52,64,023 లక్షల రూపాయల నగదు తీసుకుని, ఎస్‌బీఐకి చెందిన నకిలీ అపాయింట్‌మెంట్ లెటర్, ఐడీ కార్డు, ఈమెయిల్, నకిలీ ధృవపత్రాలు ఇచ్చి మోసం చేసిందని అది గ్రహించి డబ్బులు అడిగితే సమాధానం చెప్పకుండా తిరిగి నన్నే బెదిరిస్తూ ఉండడంతో మోసపోయానని గ్రహించిన బాధితురాలు సైదాపురం పోలీసు స్టేషన్‌లో రజితపై ఫిర్యాదు చేయడం జరిగిందని సీఐ శ్రీనివాసరావు తెలిపారు. దీంతో కేసు నమోదు చేసి పూర్తి స్థాయిలో విచారణ చేయగా, రజిత డబ్బులు తీసుకుంది వాస్తమేనని దర్యాప్తులో తేలడంతో నిందితురాలు అయిన రజితను అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరు పరచడం జరిగిందని ఆయన అన్నారు. ఈమె చేసిన మోసం వ్యవహారంలోఇతరుల ప్రమేయంపై కూడా దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీనివాసరావు తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని ఎవరు చెప్పినా నమ్మవద్దని, అలా ఎవరైనా చెప్పే 112, 1930 నంబర్లకు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని ఆయన తెలిపారు. సీఐతో పాటు ఇన్‌చార్జి ఎస్సై లక్ష్మీభవాని, సిబ్బంది ఉన్నారు.

## మరింత పారదర్శకంగా రెవెన్యూ సేవలు తహసీల్దార్ కె. జయజయరావు



**కోట,జూన్ 20 ప్రభాతవార్త :** ప్రజల అసరాలకు అనుగుణంగా మరింత పారదర్శకంగా రెవెన్యూ సేవలు అందిస్తున్నామని తహిసీల్దార్, కె.జయజయరావు అన్నారు. శనివారం స్థానిక రెవెన్యూ కార్యాలయూంలో రెవెన్యూ డే ను నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ జయజయరావు అన్ని శాఖల కంటే రెవెన్యూ శాఖ ఏంతో కీలకమైం దన్నారు.అన్ని రకాల సేవలతో పాటు రెవెన్యూ శాఖ సంబందించిన సేవలను బరువుగా కాకుండా బాధ్యతగా తీసుకొని సేవలు అందించాలని సూచించారు. రెవెన్యూ శాఖలో పని చేసే సిబ్బంది అందరూ సాంకేతికతను అలవర్చుకొవడంతో పాటు నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకొవాలన్నారు. ప్రభుత్వ భూములు పరిరక్షణ ,అక్రమణల నివారణ, రికార్డల నవీకరణ వంటి అంశాల పై దృష్టి పెట్టాలని సూచించారు. రోజు వారి రెవెన్యూ కార్యక్రమాలో బిజీగా ఉంటారని విధులతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని కోరారు. సిబ్బందికి అప్పగించిన పనులను సమాయాన్ని సర్దుబాటు చేసుకొంటూ అంకితభాంతో సేవలను అందిచాలని కోరారు. ప్రజల విశ్వాసమే రెవిన్యూ శాఖకు నిజమైన గురిత్తుపు అన్నారు. అనంతరం విశ్రాంతి ఆర్ఐ చంద్రయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిటి మల్లిఖార్జున్‌రావు, విఆర్ఓలు కృష్ణయ్య సుబ్రమణ్యం, యాదవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తల్లీ.. ఎక్కడ..!

**– అధికారులకు సవాల్‌గా మారిన తల్లికి వందనం**

**కోట, జూన్ 20 ప్రభాతవార్త :** జిల్లాలో తల్లికి వందనం పథకం లబ్ధిదారుల సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చేందుకు కసరత్తు ముమ్మరం చేశారు. గత ఏడాది ఇన్ యాక్టివ్ జాబితాలో ఉన్న తల్లుల బ్యాంకు ఖాతాలకు ఎన్‌పిసిఐ వెరిఫికేషన్, ఆధార్ లింక్ ప్రక్రియ పూర్తి చేయడం ఇప్పుడు అధికారులకు పెద్ద సవాల్‌గా మారింది. పెండింగ్ జాబితాను సున్నా స్థాయికి తీసుకురావాలని అధికారులు ప్రయత్నిస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సామాజిక, ఆర్థిక కారణాలు అడ్డంకిగా మారాయి. చాలామంది లబ్ధిదారులు ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడంతో వారిని సంప్రదించడం అధికారులకు కష్టంగా మారింది. మరికొందరికి ఇఎన్‌పిసిఐ వెరిఫికేషన్, ఆధార్ లింక్ ప్రక్రియపై కనీస అవగాహన లేకపోవడం సమస్యగా మారింది. కొందరు విద్యార్థులకు తల్లిదండ్రులు లేకపోవడం, మరికొందరికి తల్లులు లేకపోవడం వంటి ప్రత్యేక పరిస్థితులు ఉన్నాయి. ఇలాంటి సందర్భాల్లో బ్యాంకుల అనుసంధానం ఎలా అన్నది స్పష్టత లేదు. ప్రభుత్వం త్వరలోనే తల్లికి వందనం నిధులు విడుదల చేయనుంది. ఆలోగా పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారులతో వెరిఫికేషన్ ఎలా చేయించాలో అర్థంకాక అధికారులు తలలు పట్టుకుంటున్నారు. కోట మండలంలో 2025-26 సంవత్సరానికి 10,633 మందిని తల్లికి వందనం పథకం కింద గుర్తించినట్లు ఎంఇఓ దారా మస్తానయ్య తెలిపారు. గత సంవత్సరం కూడా కొంతమందికి తల్లికి వందనం పథకంలో నగదు జమకాలేదని చెప్పారు.

## అన్నదాతకు అండగా- రైతుల ఖాతాల్లో నగదు జమ



**కోట, జూన్ 20 ప్రభాతవార్త :** తొలకరి జల్లులు పడుతున్నాయ్. విత్తనాలు చల్లే సమయంలో రైతన్న పెట్టుబడులకు ప్రభుత్వం భరోసా కలి స్తుంది. సూపర్‌సిక్స్ హామీల అమలులో భాగంగా ప్రభుత్వం అన్నదాత సుఖీభవ-పీఎం కిసా న్ పథకం కింద ఈ ఆర్థిక సంవత్సరంలో తొలి విడత పెట్టుబడి సహాయం శనివారం అంద జేసింది. వ్యవసాయాన్ని లాభసాటిగా చేయాలన్న లక్ష్యంతో ఒక్కొక్క రైతుకు ఏటా రూ.20 వేలు పెట్టుబడిసాయం అందిస్తున్న సంగతి తెలిసిందే. కోట మండలంలో 3,753 మందికి లబ్ధి చేకూరనుంది. వ్యవసాయ సీజన్ ప్రారంభమయ్యే జూన్ నెలలో రైతుల ఖాతాలకు ఒక విడత సొమ్ము జమ చేస్తుంది. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయడానికి ఇది ఉపయోగపడుతుంది. కేంద్రం రూ.6 వేలు మూడువిడతల్లో సమకూరుస్తుండగా, రాష్ట్రప్రభుత్వం రూ.14 వేలు ఇస్తుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇది తొలివిడత. కోట మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ యోజన కార్యక్రమాన్ని వీక్షించేలా వ్యవసాయాధికారి సుచేంద్రప్రసాద్ ఏర్పాట్లు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ,ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు సందేశాలను టీవీ స్క్రీన్ల ద్వారా రైతులు వీక్షించారు.

## అన్నదాతల సంక్షేమమే ధ్యేయం



**గూడూరు, జూన్ 20, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతన్నల ఆర్థిక భద్రతకు పెద్దపీట వేస్తూ మరో చారిత్రాత్మక అడుగు వేశామని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. శనివారం పిఎం కిసాన్ పథకం తొలి విడత నిధులు జమ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండో ఏడాది అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద తొలి విడత నిధులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు లింగంగుంట్ల వేదికగా నేరుగా రైతుల ఖాతాల్లోకి విడుదల చేయనున్నారన్నారు.ఈ విడతలో 46.85 లక్షల రైతు కుటుంబాలకు రూ.3,125 కోట్ల ఆర్థిక సాయం అందుతోంది. ప్రతి రైతు ఖాతాలో రూ.7,000 జమ అవుతున్నాయని, ఈ నిధులలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వాటాగా రూ.2,342.92 కోట్లు, కేంద్ర పీఎం కిసాన్ వాటాగా రూ.782.55 కోట్లు విడుదల చేయడం జరుగుతుందన్నారు.రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది అనే నమ్మకంతో, పెట్టుబడి భారం నుంచి అన్నదాతకు ఉపశమనం కలిగించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. వ్యవసాయ రంగాన్ని తిరిగి బలోపేతం చేసి, ప్రతి రైతు కుటుంబంలో వెలుగులు నింపే వరకు శ్రమిస్తామన్నారు. చంద్రబాబు నాయకత్వంలో ఏపీ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు. నియోజకవర్గంలో ఉన్న 22225 మంది రైతులకు 14 కోట్ల 74 లక్షల రూపాయలు కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. గూడూరు మండలం 5188 మంది రైతులకు 3 కోట్ల 36 లక్షలు, చిల్లకూరు మండలం 4591 మంది రైతులకు 3 కోట్ల 7 లక్షలు, కోట మండలం 3753 మంది రైతులు 2 కోట్ల 49 లక్షలు, వాకాడు మండలం 3795 మంది రైతులు 2 కోట్ల 48 లక్షలు, చిట్టమూరు మండలం 4898 మంది రైతులు 3 కోట్ల 33 లక్షలు రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉండేది మన కూటమి ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రజలు భాగస్వాములు కావాలి



**నెల్లూరు, జూన్ 20, ప్రభాతవార్త – వైద్యం :** ప్రజలు తమ దైనందిన జీవితంలో కనీస వ్యాయామం చేయడంతో పాటు, యోగాను జీవితంలో ఒక భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యవంతులుగా ఉండవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి వి. సుజాత పిలుపునిచ్చారు. శనివారం నెల్లూరులోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా డాక్టర్ వి.సుజాత ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు వ్యాయామం పట్ల కనీస శ్రద్ధ చూపకపోవడం ఒత్తిడి జీవితం గడపడం వంటి వాటి కారణంగా మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధుల బారిన పడుతున్నారని వీటికి గురికాకుండా ఉండాలంటే ప్రతిరోజు నడక మరియు యోగాసనాలు అవలంబించ వలసిందిగా ప్రజలకు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆ కార్యక్రమంలో ఆదివారం ప్రజలను భాగస్వాములను చేసి యోగ పై విస్తృత అవగాహన కల్పించవలసిందిగా ఆదేశించారు. యోగ పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు కొనసాగించాలని మరియు ప్రతిరోజు యోగాసనాలు ఆచరించేలా వారి దైనందిన జీవితంలో యోగా ఒక భాగం అయ్యేలా ప్రజలను చైతన్యవంతులు చేయాలని వైద్య ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఐఓ డాక్టర్ ఏ. ఉమామహేశ్వరి, డిఎన్‌ఎమ్‌ఓ డాక్టర్ రమేష్, డిపిఎంఓ డాక్టర్ సునీల్, ఎన్‌సిడిపిఓ డాక్టర్ అంసుధర్ , డెమో డాక్టర్ కే కనక రత్నం, డిఎంఓ సింహాచలం, ఏవో నిశాంత్ రెడ్డి, రమేష్, వివిధ విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## ప్రమాదాలకు నిలయంగా గుండవోలు మలుపు

**..నివరణా చర్యలు ఎప్పుడంటున్న ప్రజలు**



**రాపూరు, జూన్20ప్రభాతవార్త :** రాపూరు మండల పరిధిలోని జాతియ రహదారి 565పై గుండవోలు గ్రామం వద్ద వున్న మలుపు వాహనదారులకు మృత్యు ఉచ్చుగా మారింది. జాతియ రహదారి నిర్మాణం నుండి నేటి వరకు అనేక ప్రమాదాల్లో సుమారు 10 మంది వరకు ప్రాణాలు కోల్పోయినట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికి జాతియ రహదారి అధికారులు ప్రమాదాల నివారణకు శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టక పోవడం పట్ల ప్రజలు,వాహనదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.
ఈ మలుపు వద్ద వున్న వంపు తీవ్రంగా ఉండటంతో ఇక్కడ వేగ నిరోధక చర్యలు పెద్దగా లేకపోవడంతో తరచూఅనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, భారీ వాహనాల డ్రైవర్లు ఈప్రాంతంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. ప్రమాదం జరిగిన తరువాత హడావుడి చేయడం తరువాత తిరిగి నివారణా చర్యలు మరిచిపోవడంతో ప్రతి నిత్యం ఇక్కడ ప్రమదాలు జరుగుతున్నాయి. ప్రమాదకరమైన ఈ మలుపు వద్ద హెచ్చరిక బోర్డుల ఏర్పాటు, రంబుల్ స్ట్రిప్స్ వేయడం, స్పీడ్ పరిమితి బోర్డుల ఏర్పాటు, అవసరమైతే ఈ రోడ్డును సాంకేతికంగా సరిచేయడం వంటి చర్యలు చేపట్టి ప్రమాదాలు జరగకుండా ఈ ప్రాంతాన్ని సురక్షిత ప్రాంతంగా మార్చల్సిన అవసరం వుంది. ప్రమాదాలు జరిగిన తరువాత స్పందించడం కంటే ముందుస్తు చర్యలే ప్రజల ప్రాణాలను కాపాడగలవని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ మలుపు వద్ద శాశ్వత రక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా వుంది.

## నెల్లూరు అపోలో హాస్పిటల్‌లో అద్భుతం



**నెల్లూరు, జూన్ 20, ప్రభాతవార్త – వైద్యం :** అత్యంత ప్రమాదకరమైన, సంక్లిష్టమైన గర్భాధారణ కేసులలో కూడా నెల్లూరులోని అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ అంతర్జాతీయ స్థాయి వైద్య సేవలను అందిస్తూ, వైద్య రంగంలో ప్రజల నమ్మకాన్ని నెలబెట్టుకుంటుందని మరోసారి రుజువైంది. మొదటి సారి గర్భం దాల్చిన ఒక మహిళకు సంబంధించి అరుదైన, అత్యంత ప్రమాదకరమైన 35 వారాల ముగ్గురు పిల్లల గర్భాధారణను విజయవంతంగా నిర్వహించింది. హాస్పిటల్ సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ టి.జి. లక్ష్మి దుర్గ నేతృత్వంలోని నిపుణులైన వైద్య బృందం ఈ ప్రక్రియ ద్వారా ముగ్గురు ఆరోగ్యకరమైన శిశువులు సురక్షితంగా జన్మించారు. సాధారణంగా ఒకే కాన్పులో ముగ్గురు పిల్లలు జన్మించడం చాలా అరుదు. 8 వేల మంది తల్లులలో ఒకరికి మాత్రమే ఈ తరహాలో ఒకే కాన్పులో ముగ్గురు జన్మిస్తుంటారు. ఈ మహిళకు గర్భాధారణ మధుమేహం ఉండటంతో ఈ కేసు సవాలుగా మారింది. అయినప్పటికీ వైద్య బృందం అత్యంత జాగ్రత్తతో పర్యవేక్షణ, సమగ్ర చికిత్స, ఖచ్చితమైన శస్త్ర చికిత్త ప్రణాళికతో విజయవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించి తల్లి నుంచి ముగ్గురు ఆరోగ్యవంతమైన శిశువులను ప్రసవింపజేశారు. ప్రసవానికి ముందు తల్లికి క్రమం తప్పకుండా అల్ట్రాసౌండ్ పరీక్షలు, పిండం ఎదుగుదల పర్యవేక్షణ, రక్తంలో గ్లూకోజ్ స్థాయిని ఖచ్చితంగా నియంత్రించడం వంటివి చేస్తూ డాక్టర్ టి.జి. లక్ష్మీ దుర్గ నేతృత్వంలో అనస్థీషియా వైద్యులు, ఫిజీషియన్లు, నియోనాటాలజిస్టులు, నర్సింగ్ సిబ్బందితో కూడిన మల్టీడిసిప్లీనరీ బృందం సురక్షితమైన ఫలితాన్ని సాధించింది. ప్రస్తుతం తల్లీ, ముగ్గురు శిశువులు ఆరోగ్యంగా ఉన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో డాక్టర్ టి.జి.లక్ష్మి దుర్గ మాట్లాడుతూ ప్రసూతి వైద్యంలో ముగ్గురు పిల్లల గర్భాధారణ అనేది అత్యంత సవాలుతో కూడుకున్న విషయమని, దానికి తోడు మధుమేహం తోడైతే హైరిస్క్ కేసుగా పరిగణించాల్సి ఉంటుందని అన్నారు. నిరంతరం పర్యవేక్షణ, 35 వారాల పాటూ గర్భాధారణను విజయవంతంగా పొడిగించి, ముగ్గురు పిల్లలను సురక్షితంగా డెలివరీ చేశామ న్నారు. అధునాతన ప్రసూతి నిర్వహణ నెల్లూరు అపోలో హాస్పిటల్‌లో అందుబాటులో ఉందని డాక్టర్ టి. జి. లక్ష్మిదుర్గ వెల్లడించారు. ఈ మీడియా సమావేశంలో ఆమెతో పాటూ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్, చిన్న పిల్లల వైద్య నిపుణులు డా. రాజశేఖర్ రెడ్డి, డా. రఫీ, యూనిట్ హెడ్ డాక్టర్ బింధు భార్గవి రెడ్డి, వివిధ విభాగాల వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నారాయణ పిడియాట్రిక్ ఒబేసిటి కేర్ సేవలు ప్రారంభం



**నెల్లూరు, జూన్ 20, ప్రభాతవార్త – వైద్యం :** ప్రస్తుత కాలంలో పిల్లల్లో పెరుగుతున్న ఊబకాయం (ఒబేసిటి) సమస్యను దృష్టిలో ఉంచుకుని, నారాయణ మెడికల్ కాలేజ్ హాస్పిటల్ ప్రత్యేకంగా"నారాయణ పిడియాట్రిక్ ఒబేసిటి కేర్" సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ సందర్భంగా హాస్పిటల్ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డా. హరీష్ రావులపల్లి మాట్లాడుతూ అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, ఎక్కువ సేపు స్క్రీన్ టైమ్, శారీరక వ్యాయామం లేకపోవడం వంటి కారణాల వల్ల చిన్నవయస్సులోనే పిల్లలు ఊబకాయానికి గురవుతున్నారని, ఇది భవిష్యత్తులో మధుమేహం, రక్తపోటు, హార్మోన్ల అసమతుల్యత, గుండె సంబంధిత సమస్యలకు దారితీసే ప్రమాదం ఉందనే ఉద్దేశంతో సామాజిక బాధ్యతగా మేము నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా ఈ నారాయణ పిడియాట్రిక్ ఒబేసిటి కేర్ సేవలను ప్రారంభించామన్నారు. ఈ ఒబేసిటీ కేర్‌లో ఊబకాయంకు గల కారణాలను పరిశీలించి, ప్రాథమిక పరీక్షలు ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని, ప్రత్యేక పరీక్షల పై 50 శాతం రాయితీ లభిస్తుందని, అలాగే డైటీషియన్ ఆహార సూచనలు అందిస్తారని, ఈ సేవలు నారాయణ హాస్పిటల్ ఓ బ్లాక్ మొదటి అంతస్తు నందు చిన్నపిల్లల విభాగంలో సోమవారం నుండి శనివారం వరకు ఉదయం 10.00 నుండి సా 4.00 గంటల వరకు అందుబాటులో ఉంటాయని, పిల్లల సౌకర్యార్థం ఆదివారం కూడా 10 గంటల నుండి మధ్యాహ్నం గంటల 1.30 నిమిషాల వరకు అందుబాటులో ఉంటాయని, ఈ అవకాశం జూలై 26వ తేది వరకు ఉచితంగా అందుబాటులో ఉంటుందని తెలిపారు. అనంతరం నారాయణ హాస్పిటల్ పిడియాట్రిక్ విభాగాధిపతి డా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఊబకాయంతో ఉన్న పిల్లల కొరకు ఈ సేవలను ప్రారంభించడం జరిగిందని, ప్రాథమిక పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతుందని, అలాగే బరువు తగ్గేందుకు అవసరమైన సలహాలు, చికిత్సలు అందించడం జరుగుతుందని, ఒకవేళ హార్మోన్ల సమస్య ఉన్నట్లయితే ఉచితంగా ఎండోక్రైనాలజిస్ట్‌ను సంప్రదించవచ్చునని, వారు సూచించిన ప్రత్యేక పరీక్షలపై 50 రాయితీ లభిస్తుందన్నారు. పిల్లలను ఆరోగ్యవంతమైన యువతగా మార్చాలన్నదే ఈ కార్యక్రమం ఉద్దేశం అన్నారు. ఈ ఉచిత సేవలు జూలై 26వ తేది వరకు అందుబాటులో ఉంటాయని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎండోక్రైనాలజి విభాగాధిపతి డా. టి. సునంద మాట్లాడుతూ నెల్లూరులో మొట్టమొదటిసారి చిన్నపిల్లల్లో ఊబకాయం సమస్యకు పరిష్కారంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, స్కూల్కు వెళ్లే పిల్లలు జంక్ఫుడ్ తీసుకోవడం, శారీరక క్రీడలు తగ్గిపోవడం, ఎక్కువసేపు స్క్రీన్ చూడటం, ఆహారం పై నియంత్రణ లేకపోవడం వంటి కారణాలతోపాటు హార్మోన్ల సమస్య వలన కూడా ఊబకాయం బారిన పడుతున్నారని తెలిపారు. ఈ ప్యాకేజీ ద్వారా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యను గుర్తించి తగు చికిత్సలు తీసుకోవడం ద్వారా పిల్లల ఆరోగాన్ని కాపాడుకోవచ్చున్నారు. అనంతరం నారాయణ హాస్పిటల్ చిన్నపిల్లల వైద్యులు డా హారిక చిన్నపిల్లలు ఊబకాయం బారిన పడకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఒకవేళ ఊబకాయం తగ్గించుకోకపోతే భవిష్యత్తులో ఎలాంటి అనారోగ్య సమస్యలు వస్తాయి అనే అంశాల గురించి వివరించారు. చీఫ్ డైటీషియన్ పద్మజమదన్ మాట్లాడుతూ నేడు ప్రసార మాధ్యమాల ద్వారా వస్తున్న అనేక రకాల పిల్లల పౌష్టికాహారం పై తల్లిదండ్రులకు ఎన్నో సందేహాలను కల్గిస్తున్నాయని, అయితే పిల్లల వయస్సు, ఎత్తు, బరువు ఆధారంగా ఒక్కొరికీ ఒక్కోవిధమైన ఆహార నియమావళి ఉంటుందని, ఊబకాయంతో ఉన్న పిల్లలు ఈ ఒబేసిటీ కేర్ సేవలను ఉపయోగించుకోవాలన్నారు. నారాయణ హాస్పిటల్ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డా. హరీష్ రావులపల్లి, పిడియాట్రిక్ విభాగాధిపతి డా.చంద్రశేఖర్,డా.సాంబశివరావు,డా. హారిక, చీఫ్ డైటీషియన్ మాగంటి పద్మజమదన్, హాస్పిటల్ ఏజీఎం ఎ.సి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో విద్యుత్ చౌర్యంపై విస్తృత మెరుపు దాడులు



**నెల్లూరు, జూన్ 20, ప్రభాతవార్త – వైద్యం :** నెల్లూరు జిల్లాలో విద్యుత్ చౌర్యాన్ని అరికట్టేందుకు విజిలెన్స్ విభాగం ఆధ్వర్యంలో గత రాత్రి విస్తృత స్థాయిలో మెరుపు దాడులు నిర్వహించినట్లు నెల్లూరు జిల్లా విజిలెన్స్ విభాగపు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుధాకర్ తెలిపారు. విద్యుత్ చౌర్యం కారణంగా సంస్థకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లడమే కాకుండా, నిజాయితీగా బిల్లులు చెల్లించే వినియోగదారులపై అదనపు భారం పడుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో విద్యుత్ చౌర్యాన్ని పూర్తిగా అరికట్టేందుకు రాయచోటి, కడప, తిరుపతి, కర్నూలు, నంద్యాల, నెల్లూరు జిల్లాలకు చెందిన అధికారులతో కలిసి సమన్వయంతో ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. మొత్తం 18 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ మెరుపు దాడుల్లో కావలి రూరల్, బోగోలు, ఎం.వి.పాలెం, మైపాడు, ముత్తుకూరు, చిల్లకూరు, ఊటుకూరు ప్రాంతాల్లో మొత్తం 16 విద్యుత్ చౌర్య కేసులను గుర్తించినట్లు తెలిపారు. ఈ కేసులకు సంబంధించి సుమారు రూ.12 లక్షల మేర జరిమానాలు విధించామని పేర్కొన్నారు. విద్యుత్ మీటర్లలో అక్రమ మార్పులు చేయడం, నేరుగా లైన్లకు కనెక్షన్లు తీసుకోవడం, మీటర్‌ను బైపాస్ చేసి విద్యుత్ వినియోగించడం వంటి అక్రమాలు గుర్తించినట్లు వివరించారు. విద్యుత్ చౌర్యం చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు విద్యుత్‌ను చట్టబద్ధంగా వినియోగించి సంస్థకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇక ముందు కూడా విజిలెన్స్ విభాగం మరియు ఏపీటీఎస్ అధికారులతో కలిసి జిల్లావ్యాప్తంగా మరింత విస్తృత స్థాయిలో ఇలాంటి మెరుపు దాడులు నిర్వహించేందుకు కొత్త కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని, విద్యుత్ చౌర్యాన్ని పూర్తిగా నిర్మూలించే దిశగా చర్యలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

## కిమ్స్‌హాస్పిటల్ నెల్లూరులో అంతర్జాతీయ యోగా దినోత్సవం



**నెల్లూరు, జూన్ 20, ప్రభాతవార్త – వైద్యం :** నెల్లూరులోని కిమ్స్ హాస్పిటల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈషా ఫౌండేషన్ ప్రత్యేక యోగా శిక్షణా కార్యక్రమం విజయ వంతంగా నిర్వహించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం సాయంత్రం 05:00 నుండి 06.30 వరకు కిమ్స్ హాస్పిటల్, నెల్లూరులో ప్రత్యేక యోగా శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణలో యోగా ప్రాముఖ్యతను తెలియజేస్తూ వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఈషా ఫౌండేషన్ తరపున తేజేషా పాల్గొని కిమ్స్ హాస్పిటల్ డాక్టర్లకు, సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. యోగా నిపుణులు శ్వాస వ్యాయామాలు, ఆసనాలు, ధ్యానం వంటి పద్ధతులను ప్రదర్శించి, ప్రతిరోజూ యోగా చేయడం వల్ల ఒత్తిడి తగ్గి, శరీరానికి శక్తి, మనసుకు ప్రశాంతత లభిస్తుందని వివరించారు. కిమ్స్ హాస్పిటల్ వైద్యులు మాట్లాడుతూ ఆధునిక జీవనశైలిలో యోగా ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో భాగం కావాలని, ఆరోగ్యకరమైన జీవనానికి ఇది ఉత్తమ మార్గమని తెలిపారు. ప్రజలు ఆరోగ్యవంతమైన జీవితం కోసం యోగాను అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి యాజమాన్యం, వివిధ విభాగాల వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది, ఉద్యోగులు సుమారు 100 పాల్గొని యోగా సాధన చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. ఈ కార్యక్రమంలో వైద్యులు హెచ్ఓడి ఇంటెన్సివిస్ట్ డా. వి. జగదీష్, సీనియర్ డెంటిస్ట్ డా. ఎస్. శ్రీనివాసులు, సీనియర్ మైక్రో బయాలజిస్ట్ డా. దీప్తి, న్యూరో ఫిజిషియన్ డా. జి. సంఘ మిత్ర, న్యూరో ఫిజిషియన్ డా. వి. అభినయ రెడ్డి, సీనియర్ గైనకాలజిస్ట్ డా. మోహన సాయి రూప, సీనియర్ గైనకాలజిస్ట్ డా. రేఖ, యూనిట్ హెడ్, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. రోహిణి ప్రియ లక్ష్మి పాల్గొన్నారు.